News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :189 | ఖమ్మం | శనివారం, ఆగస్టు 23, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# గ్రామాలపై పట్టు లేని గ్రామ కార్యదర్శులు

## కార్యదర్శుల కనుసన్నల్లోనే అక్రమ కట్టడాలు

- ఏమి తెలియనట్టు మా ద్రుష్టి ఇంకా రాలేదు పై అధికారుల దృష్టి కి తిసుకెళ్తాము
- అక్రమలు వారి దృష్టికి తీసుకెళ్లిన చర్యలు మాత్రం శూన్యం
- నోటీసులు ఇచ్చి సరిపెట్టుకుంటున్న కార్యదర్శులు, పై అధికారులు
- చర్యలు తీసుకోకపోడంలో ఎవరి వాటా ఎంత?
- అక్రమ నిర్మాణాలు కూలితే భాద్యులు ఎవరు?
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తున్న అధికారులు
- ఏ గ్రామంలో పొస్టింగ్ ఉంటే అదే గ్రామంలో నివాసం ఉండాలన్న మంత్రి
- మంత్రి ఆదేశాలు పాటిస్తున్న కార్యదర్శులు ఎంతమంది










ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి పేద ధనిక తేడా లేకుండా చేరాలంటే పల్లెకు పట్టుకొమ్మలు గ్రామ కార్యదర్శులు అలాంటి గ్రామ కార్యదర్శులు ఆ గ్రామంపై ఉన్న పట్టు ఎంత?అనేది చర్చనీయాంశమైంది.ఓ గ్రామంలో ఏ నిర్మాణాలు జరగాలన్న గ్రామ కార్యదర్శి అనుమతి ఉండాల్సిందే కానీ గ్రామాల్లో జరుగుతున్న అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాల పరిస్థితి ఏంటి అడిగితే మా దృష్టి కి రాలేదు అని మాట దాటవేయడం గ్రామాల్లో అక్రమ నిర్మాణాల గురించి కార్యదర్శులకు చెప్పేది ఎవరు అని ప్రజలు వాపోతున్నారు గ్రామాల్లో ఉండాల్సిన కార్యదర్శులు ఎక్కడో సిటీలో ఉంటే గ్రామాల సమస్యలు తెలిసేది ఎలా గ్రామాల్లో అనుమతి లేకుండా ఏదైనా నిర్మాణం జరిగితే అడ్డుకోవాల్సిన కార్యదర్శులే వారికి వత్తాసు పలికి సహకరిస్తున్నారని సర్వాత్రరా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అక్రమ కట్టడలాలో వీరి వాటా ఎంత పై అధికారుల వాటా ఎంత అని గ్రామాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి దానికి ఉదాహరణ ఈ మధ్య కాలంలో కనిపిస్తున్న కట్టడాలు కొన్నిచోట్ల ఎలాటి అనుమతులు నిర్మాణాలు జరిగితే మరి కొన్నిచోట్ల మొదటి అంతస్థుకు అనుమతిని తీసుకొని ఏకంగా మూడు నాలుగు అంతస్తులు నిర్మాణం చేస్తున్నారు అయితే వీటిపై వివరణ కోరితే నోటీసులు ఇచ్చామని చేతులు దులుపుకుంటున్నారు దీనితో ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ఈ మధ్యకాలంలో ఏ సి బి రైడ్స్ సబ్ రిజిస్ట్రార్ , తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న వారి పద్ధతి మాత్రం మార్చుకోవడం లేదు వారి తో కార్యదర్శులపై కూడా రైడ్స్ చేయాలని కోరుతున్నారు మరి ఇదంతా పై అధికారుల మద్దతు లేకుండానే చేస్తున్నారా లేదా ఎవరి వాటాలు వారికి చేరుతున్నాయ అనే అనుమానాలు ఉన్నాయి




వివరాలు 2లో..

పూర్తి సమాచారం
అతి త్వరలో మీ ముందుకు...

# కమ్యూనిస్టు దిగ్గజం సురవరం కన్నుమూత

- వామపక్ష దిగ్గజం సురవరం అస్తమయం
- హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అస్తమయం
- సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ సేవలు
- నల్గొండ నుంచి రెండుసార్లు లోక్‌సభకు ఎన్నిక
- కార్మికులు, రైతుల పక్షాన ఎన్నో ఉద్యమాలు
- ఆయన మృతిపై పలువురు నేతల సంతాపం



కమ్యూనిస్టు దిగ్గజం, సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) ఇకలేరు. హైదరాబాద్ గచ్చిబౌలి కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూశారు. వయోభారానికి తోడు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. నగరంలోని మణికొండలో నివసిస్తున్న ఆయనకు భార్య డాక్టర్ బీవీ విజయలక్ష్మి, ఇద్దరు కుమారులు నిఖిల్, కపిల్ ఉన్నారు. విద్యార్థి ఉద్యమాల నుంచి జాతీయ రాజకీయాల దాకా ఎదిగిన

వివరాలు 2లో..

# హైదరాబాద్ అభివృద్ధిని విస్మరిస్తున్న కాంగ్రెస్

### వీధి దీపాలు కొనలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం

### ఉద్యోగ సంఘాల ధర్నాకు భాజపా మద్దతు

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్ నగరాభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విమర్శిం చారు. గతంలో భారాస, ఇప్పుడు కాంగ్రెస్ పుణ్యమా అని హైదరాబాద్ సమ స్యలతో విలవిలలా డుతోందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్‌లోని

వివరాలు 2లో..

# యూరియా సరఫరాకు చొరవ చూపండి



### కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్‌లకు తుమ్మల వినతి

కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాకు చొరవ తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌లను కోరారు. సచివాలయంలో శుక్రవారం యూరియాపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

వివరాలు 2లో..

# రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోంది

గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ జరుగుతోం దని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో ఆయన పర్యటిం చారు. అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీర్లగడ్డ తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో భూసేకరణకు రూ.25 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఎన్‌జీటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం రూ.10 కోట్లు చెల్లించిందని

వివరాలు 2లో..



# అవినీతిపై సరికొత్త అస్త్రం..

### జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయి



- అవినీతిపై కొత్తగా తెచ్చిన మూడు బిల్లులను సమర్థించిన ప్రధాని మోదీ
- తీవ్ర ఆరోపణలతో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ తప్పనిసరి అని వెల్లడి
- బెయిల్ రాకపోతే 31వ రోజు పీఎం, సీఎం పదవికి రాజీనామా చేయాలి
- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయంటూ పరోక్ష విమర్శలు
- కొత్త చట్టాలంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని ఎద్దేవా
- కాంగ్రెస్, ఆర్జేడీల అవినీతిపై బీహార్ సభలో తీవ్ర స్థాయిలో ధ్వజం

వివరాలు 2లో..



# మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?

### కేటీఆర్ పై జగ్గారెడ్డి ఫైర్

- కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదంటూ జగ్గారెడ్డి ఫైర్
- కాంగ్రెస్ పార్టీ చిల్లర పార్టీగా కనిపిస్తోందా? అని మండిపాటు
- కాంగ్రెస్ లేకపోతే అమెరికాలో జీతానికి పనిచేసేవాడివని వ్యాఖ్య

వివరాలు 2లో..

# ఏపీలో ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...



- ఆగస్టు 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల ఉచిత పంపిణీ
- మొత్తం 1.45 కోట్ల కుటుంబాలకు నాలుగు దశల్లో కార్డుల అందజేత
- గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో రేషన్ షాపుల వద్ద పంపిణీ
- క్యూఆర్ కోడ్, టోల్ ఫ్రీ నంబర్‌తో సరికొత్తగా స్మార్ట్ కార్డులు
- పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు టెక్నాలజీతో చెక్: మంత్రి నాదెండ్ల
- కొత్తగా 6.71 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటన

వివరాలు 2లో..

# నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ..

### ఏపీకి రూ.5,000 కోట్లు కావాలని విజ్ఞప్తి



- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి
- పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం ఈ నిధులు కోరిన సీఎం
- రాష్ట్రాల ప్రత్యేక సహాయ పథకం (SASCI) కింద సాయం అందించాలని అభ్యర్థన
- గతంలో ఇదే పథకం ద్వారా రాష్ట్రానికి రూ.2,010 కోట్లు వచ్చాయని వెల్లడి

వివరాలు 2లో..

# గ్రామాలపై పట్టు లేని గ్రామ కార్యదర్శులు

- మొదటి పేజీ తరువాయి










మంత్రి ఆదేశాలు పాటిస్తున్న కార్యదర్శులు ఎంత మంది రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి ఏ గ్రామంలో అయితే ఉద్యోగం చేస్తున్నారో అదే గ్రామంలో నివాసం ఉండాలని మంత్రి కార్యదర్శులకు పబ్లిక్ మీటింగ్ అదేశాలిచ్చారు కానీ ఆదేశాలు ఏ కార్యదర్శులు పాటించడం లేదని సిటీ లో ఉంటూ చుట్టపు చూపుల గ్రామానికి వెళ్తున్నారని ఏదైనా గ్రామంలో అవసరం ఉంటే స్థానికులు చరవాని ద్వారా సమాచారం ఇస్తే కానీ గ్రామాలకు వెళ్లడం లేదని తెలుస్తోంది అయితే దానికి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం ఫేషియల్ రికగ్నైజ్ మరియు లొకేషన్ అటెండెన్స్ పెట్టిన కొంతమంది అంబేద్కర్ ఫోటోలు సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు అప్లోడ్ చేసిన విషయం తెలిసిందే అక్రమ నిర్మాణాలు జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి తో పాటు పై అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారుగ్రామాలంలో ఉన్న అక్రమ నిర్మాణాలు స్థానికంగా లేని కార్యదర్శులు ఎవరు ఏ అధికారి లోపం

# గాజాలో తీవ్ర కరవు నెలకొంది

గాజా నగరంలో తీవ్ర కరవు స్థితి నెలకొందని ఐక్యరాజ్యసమితి (ఐరాస) శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. మధ్యప్రాచ్య చరిత్రలో ఒక ప్రాంతంలో కరువును ప్రకటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అయితే, ఈ నివేదికను ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఇదంతా హమాస్ ప్రచారం చేస్తున్న అబద్ధమని కొట్టిపారేసింది. దీంతో గాజాలో వాస్తవ పరిస్థితులపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపీసీ) అందించిన నివేదిక ఆధారంగా ఐరాస ఈ ప్రకటన చేసింది. గాజా నగరంతో సహా దాదాపు 20 శాతం ప్రాంతంలో కరవు పరిస్థితులు ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. వెంటనే కాల్పుల విరమణ జరిగి, మానవతా సాయం అందకపోతే ఖాన్ యూనిస్, దీర్ అల్-బలా వంటి దక్షిణ ప్రాంతాలకు కూడా ఈ సంక్షోభం విస్తరించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారు. జెనీవాలో జరిగిన సమావేశంలో ఐరాస సహాయ ప్రధాన అధికారి టామ్ ఫ్లెచర్ మాట్లాడుతూ, ఇది పూర్తిగా నివారించదగిన కరవు అని అన్నారు. ఇజ్రాయెల్ క్రమపద్ధతిలో అడ్డంకులు సృష్టించడం వల్లే సరిహద్దుల్లో ఆహార సరఫరా నిలిచిపోయిందని ఆయన ఆరోపించారు. "ఇది మనందరినీ వెంటాడే కరవు" అని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో ఆకలిని ఒక ఆయుధంగా ఉపయోగించడం యుద్ధ నేరమని ఐరాస మానవ హక్కుల అధికారి వోల్కర్ టర్క్ పేర్కొన్నారు.

మరోవైపు, ఐరాస నివేదికను ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా తప్పుడు, పక్షపాత నివేదిక అని పేర్కొంది. "గాజాలో కరవు లేదు. ఈ నివేదిక హమాస్ చెబుతున్న అబద్ధాలపై ఆధారపడి ఉంది" అని ఆరోపించింది. గాజాకు సహాయ సరఫరాను పెంచేందుకు తాము అన్ని చర్యలూ తీసుకుంటున్నామని ఇజ్రాయెల్ సైనిక సంస్థ 'కోగాట్' తెలిపింది.

**కరవు నిర్ధారణ ఇలా...!**

ఒక ప్రాంతంలో కరవును ప్రకటించాలంటే ఐపీసీ కొన్ని కఠినమైన నిబంధనలను పాటిస్తుంది. జనాభాలో కనీసం 20 శాతం కుటుంబాలు తీవ్ర ఆహార కొరతను ఎదుర్కోవడం, 30 శాతం చిన్నారులు తీవ్ర పోషకాహార లోపంతో బాధపడటం, ప్రతి 10,000 మందిలో ఇద్దరు పెద్దలు లేదా నలుగురు చిన్నారులు ఆకలితో మరణించడం వంటివి ఈ నిబంధనలలో ముఖ్యమైనవి. గాజాలో ఈ పరిస్థితులు ఉన్నాయని ఐపీసీ నిర్ధారించింది.

అయితే, ఘర్షణల కారణంగా మరణాల సంఖ్యను కచ్చితంగా ధృవీకరించడం కష్టంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలో సోమాలియా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో కరవును ప్రకటించినా, మధ్యప్రాచ్యంలో ప్రకటించడం ఇదే తొలిసారి. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడి తర్వాత మొదలైన ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు 60,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

# మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించిన కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఇచ్చిన పార్టీపై ఇలా మాట్లాడటం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని మండిపడ్డారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. "వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ

మీకు థర్డ్ క్లాస్ పార్టీగా, చిల్లర పార్టీగా కనిపిస్తోందా? ఆ పార్టీ నుంచే రాజకీయాలు నేర్చుకున్న మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?" అని నిలదీశారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ సాధ్యమైందని స్వయంగా కేసీఆర్ అసెంబ్లీలో చెప్పిన మాటలను కేటీఆర్ మరిచిపోయారా అని ధ్వజమెత్తారు.

తెలంగాణ రాకపోయి ఉంటే కేటీఆర్ కుటుంబం పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని జగ్గారెడ్డి హితవు పలికారు. "సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు అమెరికాలో జీతం మీద బతికేవారు. మీ కుటుంబం వేల కోట్లు సంపాదించే అవకాశం ఉండేది కాదు" అని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన తర్వాత సోనియా గాంధీ ఇంటికి వెళ్లి కలిసినప్పుడు లేనిది, ఇప్పుడు కాంగ్రెస్ చిల్లర పార్టీగా ఎందుకు కనిపిస్తోందని ఆయన ప్రశ్నించారు.

పదేళ్లు మంత్రిగా పనిచేసినా కేటీఆర్‌కు రాజకీయ పరిణతి రాలేదని, బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని జగ్గారెడ్డి అన్నారు. ఆయన తాత, నానమ్మ బతికి ఉంటే ఇలాంటి మాటలకు చెంప మీద కొట్టేవారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ చేసిన దీక్ష కూడా నాటకంలో భాగమేనని ఆయన ఆరోపించారు. తాను సచివాలయంలో సమీక్షలు నిర్వహిస్తే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసమే తాను సమీక్షలు చేస్తానని, వాటిని ఆపేది లేదని స్పష్టం చేశారు.

# కమ్యూనిస్టు దిగ్గజం సురవరం కన్నుమూత

వామపక్ష దిగ్గజం, సీపీఐ సీనియర్ నేత, ఆ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి (83) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కమ్యూనిస్టు ఉద్యమంలో ఓ శకం ముగిసినట్లయింది.

సురవరం సుధాకర్ రెడ్డి 1942 మార్చి 25న హైదరాబాద్‌లో జన్మించారు. కర్నూల్‌లోని మున్సిపల్ హైస్కూల్, కోల్స్ మెమోరియల్ హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, 1964లో కర్నూల్‌లో బీఏ (హిస్టరీ) చదివి, 1967లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 15 ఏళ్ల వయసులోనే కర్నూల్‌లోని తన స్కూల్‌లో బ్లాక్‌బోర్డులు, చాక్‌పీసులు, పుస్తకాల కోసం ఆందోళనలో కీలక పాత్ర పోషించారు. సుధాకర్ రెడ్డి 1971లో సీపీఐ జాతీయ కౌన్సిల్‌లో చేరారు. 1998లో నల్గొండ నియోజకవర్గం నుంచి లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికై, 2004లో రెండోసారి గెలుపొందారు. 2004లో ఆయన లేబర్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. 2012 నుంచి 2019 వరకు సీపీఐ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. రైతుల సమస్యలు, కార్మికుల హక్కులు, ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు.

2000లో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనల్లో కీలకంగా వ్యవహరించారు. ఆయన మరణంపై సీపీఐ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి మరణంతో కమ్యూనిస్ట్ ఉద్యమం ఒక సీనియర్ నాయకుడిని కోల్పోయిందని సీపీఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు పలువురు నాయకులు సానుభూతి తెలిపారు.

# అవినీతిపై సరికొత్త అస్త్రం..

అవినీతిపై తమ ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించబోతోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలతో అరెస్టయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు 30 రోజుల్లోగా బెయిల్ పొందలేకపోతే, 31వ రోజున తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన మూడు కొత్త బిల్లులను ఆయన గట్టిగా సమర్థించారు. శుక్రవారం బీహార్‌లోని గయలో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ తెలుసని మోదీ చురకలంటించారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ అవినీతి నిరోధక బిల్లుల పరిధిలోకి దేశ ప్రధాని కూడా వస్తారని ఆయన గుర్తుచేశారు. "ఈ చట్టం అమల్లోకి వస్తే, ఏ ముఖ్యమంత్రి, మంత్రి లేదా ప్రధానమంత్రి అయినా అరెస్ట్ అయిన 30 రోజుల్లోగా బెయిల్ తెచ్చుకోవాలి. లేదంటే వారు తమ పదవిని వదులుకోవాల్సి ఉంటుంది" అని ప్రధాని వివరించారు.

ప్రస్తుత చట్టాల ప్రకారం, ఒక చిన్న ప్రభుత్వ ఉద్యోగి 50 గంటల పాటు అదుపులో ఉంటే సస్పెండ్ అవుతాడని, కానీ ముఖ్యమంత్రులు, మంత్రులు మాత్రం జైల్లో ఉంటూ కూడా అధికార ప్రయోజనాలను అనుభవిస్తున్నారని మోదీ అన్నారు. ఇటీవల కాలంలో జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం చూశామని, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. నాయకుల తీరు ఇలా ఉంటే అవినీతిపై పోరాటం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు.

స్వాతంత్ర్యం తర్వాత 60-65 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అవినీతి కేసులు లెక్కలేనన్ని ఉన్నాయని, కానీ తమ ప్రభుత్వానికి ఒక్క అవినీతి మరక కూడా అంటలేదని మోదీ అన్నారు. బీహార్‌లోని ఆర్జేడీ అవినీతి గురించి ప్రతి చిన్న పిల్లాడికి కూడా తెలుసని ఎద్దేవా చేశారు. అవినీతిపై పోరాటాన్ని చివరి వరకు తీసుకెళ్లాలంటే ఎవరినీ వదిలిపెట్టకూడదనేది తన గట్టి నమ్మకమని చెప్పారు. కాంగ్రెస్, ఆర్జేడీ ప్రభుత్వాలు ప్రజాధనం విలువను ఎన్నడూ గుర్తించలేదని, తమ ఖజానాలు నింపుకోవడానికే దాన్ని ఉపయోగించాయని ఆరోపించారు. అందుకే వారి హయాంలో ప్రాజెక్టులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉండేవని, ప్రాజెక్టు ఆలస్యమయ్యే కొద్దీ దాని నుంచి డబ్బులు దండుకునే వారని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.

# నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అదనంగా రూ.5,000 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. ఈ మేరకు ఆయన ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడుల కోసం కేంద్రం అందిస్తున్న ప్రత్యేక సహాయ పథకం కింద ఈ నిధులను కేటాయించాలని చంద్రబాబు తన వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో ఇదే పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ.2,010 కోట్లు మంజూరైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ఈ అదనపు నిధులు అత్యవసరమని ఆయన వివరించినట్లు తెలిసింది. ఈ ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రంలో చేపట్టబోయే పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర సహకారం ఎంతో కీలకమని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ సమావేశంలో చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా పాల్గొన్నారు.

## రైతులను రెచ్చగొట్టేలా భారత
# రాష్ట్ర సమితి వ్యవహరిస్తోంది

- మొదటి పేజీ తరువాయి

తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు నీరందిస్తామని పేర్కొన్నారు. రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు. (%ువశ్రీఖఅస్త్రుఋఖ చీవఊం)

## యూరియా సరఫరాకు
# కొరవ చూపండి

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన కిషన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్ర అవసరాల దృష్ట్యా కేంద్రం ఈ నెలలో 50 వేల టన్నులు సరఫరా చేస్తామని చెప్పిందని... కానీ 28,600 టన్నులు కేటాయించి, అందులో 13,000 టన్నులు మాత్రమే పంపిణీ చేసిందని తెలిపారు. ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో అత్యధిక యూరియా వినియోగం దృష్ట్యా 3 లక్షల టన్నులను సత్వరమే పంపిణీ చేయించాలని అభ్యర్థించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కిషన్‌రెడ్డి యూరియా త్వరగా సరఫరా అయ్యేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బండి సంజయ్‌తోనూ తుమ్మల మాట్లాడారు. రామగుండం ఎరువుల కర్మాగారం పనిచేయని కారణంగా ఉత్పత్తి జరగక 63 వేల టన్నుల యూరియా సరఫరా నిలిచిపోయిందని, దానిని వెంటనే కర్మాగారం నుంచి రవాణా అయ్యేందుకు సహకరించాలని కోరారు.

# చైనాలో కుప్పకూలిన రైల్వే బ్రిడ్జి... 12 మంది మృతి

చైనాలో నిర్మిస్తున్న ఓ భారీ రైల్వే వంతెన నిర్మాణంలో ఉండగానే కుప్పకూలింది. యెల్లో రివర్‌పై శుక్రవారం జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో 12 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురి ఆచూకీ గల్లంతైంది. సిచువాన్-కింగ్‌హై రైల్వే ప్రాజెక్టులో భాగంగా ఈ వంతెనను నిర్మిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో సైట్‌లో ప్రాజెక్ట్ మేనేజర్‌తో సహా మొత్తం 16 మంది ఉన్నట్లు 'పీపుల్స్ డైలీ' వెల్లడించింది. స్టీల్ కేబుల్ తెగిపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని ప్రభుత్వ వార్తా సంస్థ జిన్హువా తెలిపింది. ఈ ఘటనలో పది మంది అక్కడికక్కడే మరణించగా, తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. చైనాలో రెండో అతిపెద్ద నది అయిన యెల్లో రివర్‌పై నిర్మిస్తున్న తొలి రైల్వే స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జి ఇదే కావడం గమనార్హం. అంతేకాదు, ప్రపంచంలోనే అతిపెద్ద స్పాన్ డబుల్-ట్రాక్ స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జిగానూ ఇది గుర్తింపు పొందింది. వంతెనకు చెందిన ప్రధాన ఆర్చ్ భాగం ఒక్కసారిగా నదిలో కూలిపోయిన దృశ్యాలను చైనా సెంట్రల్ టెలివిజన్ (సీసీటీవీ) ప్రసారం చేసింది. సమాచారం అందుకున్న వెంటనే వందలాది మంది సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

చైనాలో భద్రతా ప్రమాణాల అమలు బలహీనంగా ఉండటంతో ఇలాంటి నిర్మాణ ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయని విమర్శలు ఉన్నాయి. గతేడాది డిసెంబర్‌లో కూడా షెన్‌జెన్ నగరంలో ఓ రైల్వే నిర్మాణ ప్రదేశం కూలి 13 మంది కార్మికులు గల్లంతైన విషయం తెలిసిందే.

## హైదరాబాద్ అభివృద్ధిని విస్మరిస్తున్న కాంగ్రెస్

- మొదటి పేజీ తరువాయి

ప్రజా సమస్యలు, నగర అభివృద్ధి అంశాలపై భాజపా ఆధ్వర్యంలో సచివాలయం ఎదుట నిరసన చేపడితే, రాష్ట్ర ప్రభుత్వానికి భయం ఎందుకని ప్రశ్నించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుతోపాటు నాయకులను అరెస్టులు, హౌస్ అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. "హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ, గచ్చిబౌలి మాత్రమే కాదు. అసలైన హైదరాబాద్ అభివృద్ధిని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారమున్న చోటే ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. నేడు రాజధానిలో ఏ ప్రధాన రహదారిపైకెళ్లి చూసినా వీధి దీపాలు కనిపించవు. రాష్ట్ర ప్రభుత్వం వీధి దీపాలు కొనలేని దుస్థితిలో ఉంది. కేసీఆర్ హైదరాబాద్‌ను విశ్వనగరం అన్నారు. విశ్వనగరం కన్నా ఎక్కువ అని రేవంత్‌రెడ్డి అన్నారు. మరి ఇలాంటి నగరంలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కదా.

**జీపీఎఫ్ మొత్తాల విత్‌డ్రాపై మారటోరియం దారుణం**

రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పరిస్థితి దారుణంగా తయారైంది. వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదు. పీఆర్సీ అమలు కావడం లేదు. 200 ఉద్యోగ సంఘాలు ఐకాసగా ఏర్పడి సెప్టెంబరు 1 నుంచి ధర్నాకు పిలుపునిచ్చాయి. ఈ ధర్నాకు భాజపా పూర్తి మద్దతు ఇస్తుంది. కాంగ్రెస్ 2023లో తన మ్యానిఫెస్టో ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగు డీఏలన్నింటినీ తక్షణమే చెల్లిస్తామని హామీ ఇచ్చింది. కానీ అమలు కావడం లేదు. మరోవైపు విశ్రాంత ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారింది. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్, గ్రాట్యుటీ, జీపీఎఫ్ సకాలంలో రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జీపీఎఫ్ మొత్తాల విత్‌డ్రాపై మారటోరియం విధించడం దారుణం. కేంద్రం రాయితీపై ఇస్తున్న యూరియాను రైతులకు సక్రమంగా అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రాష్ట్రంలో యూరియా కొరత ఎందుకు ఏర్పడుతుందో సమాధానమివ్వాలి' అని కిషన్‌రెడ్డి కోరారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన పాత్రికేయుడు షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు.

## ఏపీలో ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

ఆంధ్రప్రదేశ్‌లోని రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్త అందించింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 25వ తేదీ నుంచి నాలుగు దశల్లో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. శుక్రవారం విజయవాడ సమీపంలోని కానూరు సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, ప్రభుత్వ సేవల్లో పారదర్శకతను పెంచి, చివరి వ్యక్తి వరకు ప్రయోజనాలు అందాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 1 కోటి 45 లక్షల కుటుంబాలకు ఈ స్మార్ట్ కార్డులను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్డుల పంపిణీ ప్రక్రియను ఆయా రేషన్ దుకాణాల వద్ద గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సహకారంతో పండుగ వాతావరణంలో నిర్వహిస్తామని అన్నారు.

స్మార్ట్ కార్డు ప్రత్యేకతలు ఇవే

ఈ కొత్త స్మార్ట్ కార్డులు కేవలం గుర్తింపు పత్రాలుగా కాకుండా, అనేక భద్రతా ఫీచర్లతో వస్తున్నాయని నాదెండ్ల మనోహర్ వివరించారు. ప్రతి కార్డుపై ప్రభుత్వ అధికారిక చిహ్నంతో పాటు, కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా ఉంటాయి. మోసాలకు తావులేకుండా భద్రత కోసం ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశారు. అలాగే, వినియోగదారులు తమ సమస్యలు, ఫిర్యాదులను నేరుగా తెలియజేసేందుకు వీలుగా టోల్ ఫ్రీ నంబర్ 1967ను కూడా కార్డుపై ముద్రించారు. ఈ సాంకేతికత వినియోగం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే ఇంత భారీ స్థాయిలో టెక్నాలజీతో కూడిన కార్డులు పంపిణీ చేయడం బహుశా ఇదే తొలిసారి కావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

**నాలుగు విడతల్లో పంపిణీ ఇలా...**

కార్డుల పంపిణీని ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేసేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. నాలుగు విడతల్లో జిల్లాల వారీగా పంపిణీ షెడ్యూల్‌ను మంత్రి ప్రకటించారు.

మొదటి విడత (ఆగస్టు 25): విజయనగరం, విశాఖపట్నం, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో పంపిణీ ప్రారంభమవుతుంది.

రెండో విడత (ఆగస్టు 30): చిత్తూరు, కాకినాడ, గుంటూరు, ఏలూరు జిల్లాల్లో జరుగుతుంది.

మూడో విడత (సెప్టెంబర్ 6): అనంతపురం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లో చేపడతారు.

# ఉపాధి హామీ పనుల జాతరను ఈ సీ చంద్రం తో కలిసి ప్రారంభించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.



**ఆగష్టు 22 (సీ కే న్యూస్) చేగుంట** :అక్బర్ పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనుల జాతరలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారు తాటికొండ వినోద ఇంటి వద్ద ఇంకుడు గుంతను ఈ సీ చంద్రం తో కలిసి భూమి పూజ చేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. అనంతరం గ్రామంలో 100 రోజుల ఉపాధి హామీ పనిచేసిన గోపరి మంజుల ని, అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది గౌడుగుపల్లి మల్లయ్య ని, గోషిక బాలవ్వ గారిని, గోపరి రాజయ్య ని శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో నూతన నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అమరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ గోపరి స్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేల్పుల యాదగిరి ముదిరాజ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ ప్రసాద్, అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి, మహిళా సమైక్య సిఎ స్వప్న, ఆశా వర్కర్ కవిత, గోపరి నాగరాజు,గోపరి బాలయ్య,గడ్డం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్ల X రోడ్డు నుండి ఆత్మకూర్ వరకు బిటి రోడ్డు మరమత్తులు చేపట్టాలి

● ఎండీ జహంగీర్ జిల్లా కార్యదర్శి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**

ఆత్మకూరు మండలం పల్లేర్ల గ్రామంలో సిపిఎం పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నది పర్లెల్ల ఎక్స్ రోడ్డు నుంచి పర్లెల్ల గ్రామం నుండి ఆత్మకూరు వరకు ఉన్న బీటీ రోడ్డు అద్వానంగా స్థితిలోఉన్నది దానివల్ల ప్రయాణికులు అస్తవ్యస్త తీరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చాలా ప్రధానమైన రోడ్డు వందమంది పోయే రోడ్డు ఆత్మకూరు మండలానికి పోయే ప్రధానమైన రోడ్డు వందలాదిమంది పోయే రోడ్డు ఈ రోడ్డు చాలా కాలం నుండి ఏళ్ల తరబడి దశాబ్దాల తరబడి ఈ రోడ్డు ఈ వర్షాకాలంలో గుంతలు పడి వాహనాదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వము తక్షణమే నిధులు కేటాయించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి డిమాండ్ చేస్తున్నాం ఆలేరు నియోజవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గౌరవనీయులైన శ్రీ బీర్ల ఐలయ్య గారు మీరు ఒక్క సరి ఈ రోడ్ వెంట ప్రయాణం చేయాలి ఇక్కడికి వచ్చి రోడ్డు పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము
ఈ రోడ్డుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాం
ఈ నెల 28,29,30తేదీన ఈ అంశంపై తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించబోతున్నం..
ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి వేముల బిక్షం,గ్రామ కార్యదర్శి గునబాయిన స్వామి, సీనియర్ నాయకులు %జ% గోపాల్ రెడ్డి నాయిని రాం రెడ్డి, సంగపక స్వామి ,ఎండీ హమీద్,లోడి గోపాల్ ,నాయిని కృష్ణ రెడ్డి ,నాయిని యది రెడ్డి కొమ్ము ఎల్లయ్య,స్వామి తదితరుల పాల్గొన్నారు..

# నిర్భంధాలతో ఉద్యమాలను ఆపలేరు...... అలిగే జీవన్.



**ఆగష్టు 22 (సీ కే న్యూస్)**నారాయణఖేడ్ నియోజకవర్గం లో మార్వాడి గో బ్యాక్ ఉద్యమం లో భాగంగా ఓయూ జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపు మేరకు ఖేడ్ జేఏసీ కన్వీనర్ అలిగే జీవన్ ను ఉదయం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. దళిత యువకుడిపై దాడి కి నిరసనగా ఖేడ్ బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అలిగే జీవన్ మాట్లాడుతూ మార్వాడి వ్యాపారుల అరాచకాలు ఎక్కువయ్యాయని, దాడి చేసిన వారిని అరెస్టు చేయాలనీ, లేని పక్షం లో ఉద్యమాన్నీ ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 22,** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం మణుగూరులోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల మరియు తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు.
కలెక్టర్ తరగతి గదులు, భోజనశాల, వసతి గృహాలు, పాఠశాల పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. హాస్టల్ తనిఖీ సమయంలో విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత, త్రాగునీరు, మంచం, దుప్పట్లు, స్నానాల గదులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.
తరగతి గదులను సందర్శించిన ఆయన, విద్యార్థుల చదువు పై ఆసక్తి, ఉపాధ్యాయుల బోధన నాణ్యత, అభ్యాస స్థాయి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకొని, ప్రభుత్వ మందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠ్యబోధనతో పాటు పోటీ పరీక్షల శిక్షణను కూడా అందించాలని ఆయన గైడ్ చేశారు.
భోజనశాల పరిశీలనలో, ఆహార పదార్థాల నిల్వ, వంటశాల శుభ్రత, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. తాజా పదార్థాలతోనే వంట చేయాలని, ఆహారం పోషకాహారంతోనూ, రుచికరంగానూ ఉండేలా జాగ్రత్త పడాలని సిబ్బందికి ఆదేశించారు.
కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదు అని, వసతి, భోజనం, శుభ్రత, భద్రతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి అని ఆదేశించారు. విద్యార్థులు పుస్తకాలతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరచేలా అవకాశాలు కల్పించాలి అన్నారు. పాఠశాలల నెలకొన్న సమస్యలపై నివేదికలు అందించాలని తక్షణమే పరిష్కారం చూద్దామని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# సింగరేణి సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంటాక్ట్ కార్మికుల కు చట్టబద్ధహక్కులు కల్పించండి.

సింగరేణి ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్ కి ఐ ఎఫ్ టి యు వినతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 22,**మణుగూరు ఏరియా సింగరేణి సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధ హక్కులు కల్పించాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు శుక్రవారం నాడు ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం నిర్వహణ బాధ్యతలు బి హెచ్ ఈ ఎల్ తీసుకుందని పలు సంస్థలకు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చారని వారిని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించకపోవడంతో సెంట్రల్ జీవో ప్రకారం వేతనాలు, బోనస్, స్పెషల్ ఇన్సెంటివ్, సంక్షేమ పథకాలైన సింగరేణిలో ఉచిత వైద్యం అమలు కావడం లేదన్నారు సింగరేణి యాజమాన్య స్పందించి వేతనాల పెంపు బోనస్ సంక్షేమ పథకాల అమలతో పాటు చట్టబద్ధహక్కులు కల్పించాలని కోరారు. అదేవిధంగా సింగరేణి ద్వారా కాంట్రాక్ట్ వర్కర్లకు ప్రమాద బీమా ఉన్న హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఖాతాలు తెరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ , ఓబి వర్కర్స్ యూనియన్ నాయకులు పెనుగొండ నాగార్జున, లాలయ్య, దుర్గం ప్రణయ్, మిడిదొడ్ల భద్రయ్య, సింగరేణి సోలార్ విద్యుత్ ప్లాంట్ సెక్యూరిటీ గార్డులు చల్ల కాంతారావు, పి వెంకట్రావు, పి వీరస్వామి ,బి చంద్రం ,డి దేవేందర్, పి శ్రీనివాసరావు, జి ప్రేమ్ కుమార్, పి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి పుట్టిన వేడుకలు ఘనంగా, స్టాలిన్ నర్సింలు ఆధ్వర్యంలో



**ఆగష్టు 22 ( సీ కే న్యూస్) చేగుంట**

చేగుంట మండల పట్టణంలో ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తి, మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని సిరిగోజి నర్సింలు, అనే ఒక వ్యక్తి, జీవన ఉపాధి కోసం ఆటో నడుపుతుండేవాడు, స్టాలిన్ చిత్రం విడుదలైన తర్వాత తన ఆటో వెనకాల చిరంజీవి అంటే ప్రజా సేవకుడు పేదవారినీ ఆదుకోవడంలో ముందుంటాడు, అని తెలుసుకొని మరియు స్టాలిన్ చిత్రం లో తనకు నచ్చినది, ఒకరికి చేసిన సాయం వారు ముగ్గురికి చేయమనడం చాలా గొప్ప విషయం, అని దాన్ని గమనించిన, సిరిగోజి నర్సింలు, అప్పటి నుండి తన ఆటో వెనకాల స్టాలిన్, అని రాసుకున్నాడు,అప్పటినుండి తను కూడా ఆటోలు ప్రయాణిస్తున్న గర్భిణి స్త్రీలకు బాలింతలకు ఉచితంగానే వారిని ఆటోలు తీసుకెళ్లి వారి గమ్య స్థలాలకు చేర్చేవాడు, అప్పటినుండి వారిని గమనించిన ప్రజలు, స్టాలిన్ నర్సింలు గా వారికి నామకార్థన చేశారు, వారికి చిరంజీవి అంటే ఎంతో ఇష్టం ఆయన చేసే సేవలను చూసి తను కూడా, మెగాస్టార్ లాగా నా వంతు సహాయంగా, ఏదో చేయాలని నిర్ణయించుకుని, చిరంజీవి పుట్టినరోజు, ప్రతి సంవత్సరం ఆగస్టు 22 న, పుట్టినరోజు జరిపించి, ప్రభుత్వ ఆసుపత్రిలో, మరియు అంగన్వాడి కేంద్రాలలో పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి, బర్త్డే సందర్భంగా చేగుంట గ్రామవాసి స్టాలిన్ నర్సింలు గర్భిణీలకు రోగులకు అంగన్వాడి పిల్లలకు, పండ్లు బ్రెడ్లు చాక్లెట్స్ అందజేశారు,
ఈ కార్యక్రమంలో స్టాలిన్ నర్సింలు, చౌదరి శ్రీకాంత్, మేకల రవి, చాన్ పాషా, జావిద్, రాజు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ పరిరక్షణ హాస్టల్ పటిష్టత కై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జీపు యాత్ర




**ఆగస్టు 22 ( సీ కే న్యూస్) మంచిర్యాల జిల్లా:** జన్నారం మండల కేంద్రంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై అనునిత్యం సమరశీల పోరాట నిర్వహిస్తూ ఎన్ని అడ్డంకులు ఎదురైనా ముందుకు సాగుతూ అందరికీ విద్య అందుబాటులోకి రావాలని చదువుతున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విద్య వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ నిరంతరం మహోత్తర విద్యార్థి ఉద్యమాల నిర్వహిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో దాగం శ్రీకాంత్ ఇదినూరి అభినవ్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్లో సొంత భవనాలు నిర్మించాలని గురుకుల పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని ప్రతి గురుకుల సొంతభవనాలు నిర్మించాలి ప్రతి హాస్టల్లో వారానికి ఒకసారి మెడికల్ చెక్ అప్ తో పాటు మెడికల్ కిట్టు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని విద్యార్థిని విద్యార్థులకు సరిపడా మూత్రశాలలు మరుగుదొడ్లు స్నానపు గదులు బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు తక్షణమే విడుదల చేయాలి అసెంబ్లీలో విద్య రంగానికి 30% నిధులు కేటాయించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలి అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన అమలు చేయాలి రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాలి నూతన విద్యా విధానం ఎన్ఈపి.2020 రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దాగం శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ మరియు జన్నారం మండల ప్రజా సంఘాల నాయకులు కనికరపు అశోక్ కూకట్కారి బుచ్చన్న లక్ష్మణ్ గుడ్ల రాజన్న పోతు విజయ శంకర్ జయ మరియు ఎస్ఎఫ్ఐ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు

# నానో యూరియా తో ప్రయోజనాలు

రసాయన ఎరువులకు దీటుగా
రైతుల్లో చైతన్యం రావాలి, వ్యవసాయ
అధికారి హరిప్రసాద్

**ఆగష్టు 22 (సీ కే న్యూస్) చేగుంట :** నానో తో పర్యవరణ పరిరక్షణ పోషక విలువల సామర్థ్యం ఎక్కువ
నేలకు, పంట కు మేలు రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలి నానో యూరియా తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని మండల వ్యవాయాధికారి హరి ప్రసాద్ అన్నారు
చెగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో రైతు సిద్ధిరాములు నానొ యూరియా డేమో ను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ నానో యూరియా వాడకం వల్ల దిగుబడిలో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని అత్యంత ప్రయోజన కరిణిగా ఉన్న నానో యూరియాని రైతులు వాడాలి అని,
నానో యూరియా అనేది నానోటెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే ఎరువు... దీనిని వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని , పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందన్నారు సాంప్రదాయ యూరియా వాడటం వల్ల పర్యవరణ కాలుష్యం,భూగర్భ జల వనరులకు ఇబ్బంది కలగడమే కాకుండా, నేలకు కూడా చాలా నష్టం కలుగుతుందన్నారు సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ మొత్తంలో వాడడం వల్ల..ఇది మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు, అధిక దిగుబడి తో పాటు మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలను పండించడానికి నానో యూరియా సహాయపడుతుందన్నారు
నానో యూరియా ద్రవ రూపంలో ఉండటం వల్ల, రవాణా, నిల్వ చేయడం సులభతరమన్నారు. పంటలకు పోషకాలు అందించడంలో రసాయన ఎరువులకు ధీటుగా నానో ఎరువులు పనిచేస్తయన్నారు సంప్రదాయ యూరియా నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి విడుదలై పర్యావరణానికి హాని చేస్తుందని. రసాయన యూరియా అధిక



వాడకం వల్ల పొటాష్, పాస్పరస్ లభ్యతను తగ్గిస్తుందని. నత్రజనిని వేగంగా విడుదల చేసే సంప్రదాయ యూరియా కంటే.. నానో యూరియా బెటర్ అని వ్యవసాయ అధికారి తెలిపారు సారవంతమైన నేలను కాపాడుకోడానికి నానో ఎరువుల వాడకం మంచిదని. నానో సాంకేతికపై రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామనారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మాధవి, భూపాల్, రైతులు నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలకు అతీతంగా భవాని మాత దేవాలయం అభివృద్ధి చేద్దాం

- సమాజంలో చేసిన మంచి పనులే శాశ్వతం
- అందరిలా పీడించి పిప్పి చేయను.. ఎమ్మెల్యే శంకర్ సంచలన కామెంట్స్
- ఎలికట్ట భవానీ మాత ఆలయ అభివృద్ధికి కలిసి రండి
- ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పుర ప్రముఖులు, గ్రామస్తులతో సమావేశం
- విరాళాలను ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్
- రూ. 21 లక్షలు స్వచ్ఛందంగా ప్రకటించిన దాతలు, భక్తులు
- కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి రూ. 5లక్షల ప్రకటన





సి కే న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 22:సమాజం కోసం చేసిన మంచి పనులే జీవితంలో చివరకు చిరస్థాయిగా నిలబడతాయని సొంత స్వార్థం మానుకొని కొంత సమాజం కోసం వెచ్చించాలని అందరిని కాపాడే ఆ మహాతల్లి ఎలికట్ట భవాని మాత ఆలయ అభివృద్ధి కోసం భక్తులు పాటుపడాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని ఎలికట్ట భవాని మాత ప్రాచీన దేవాలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం 50 లక్షల రూపాయలు మంజూరు చేసిన నేపథ్యంలో భక్తులు కూడా మరింత కానుకలు విరాళాలు ఆలయానికి సమర్పిస్తే కనీవిని ఎరుగని రీతిలో ఈ ఆలయం ఈ ప్రాంతం రాష్ట్రస్థాయిలోనే అగ్రగామిగా నిలుస్తుందని ఎమ్మెల్యే కోరారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఎలికట్ట భవాని మాత దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులతోపాటు పుర ప్రముఖులు మాజీ ప్రజా ప్రతినిధులు భక్తులు తదితర కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలు అభివృద్ధి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఇచ్చిన పిలుపుమేరకు వేదికపైనే కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి 5 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఆయన దారిలోనే కొందుర్గు సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి 2 లక్షలు మరికొందరు రెండు లక్షల చొప్పున విరాళాలు ప్రకటించారు. మొత్తం 21 లక్షల రూపాయలు అభివృద్ధి కమిటీ సమావేశంలో దాతలు ప్రకటించడం విశేషం. దాతల సహకారంతో ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుందని అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడతామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రకటించారు. సభలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. మనిషికి ఏదీ శాశ్వతం కాదని పోయేటప్పుడు ఏది వెంట రాదని వేదాంత ధోరణితో మాట్లాడారు. ప్రతి మనిషిలో ఆధ్యాత్మిక చింతన అలవాటు పడాలని అన్నారు. ప్రతి ఒక్కరు నీతి నిజాయితీ నిబద్ధతతో వ్యవహరించాలని సమాజం మెచ్చే విధంగా పనులు చేపట్టాలని సూచించారు. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కొట్టదనే చందంగా ఆ భగవంతుడి ఆజ్ఞతోనే ఈనాడు ఈ సమావేశం జరుగుతోందని అమ్మవారి ఆలయం అభివృద్ధి చెందితే ఆలయంతో పాటు ఈ ప్రాంతం కూడా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు.

**ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు**

ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంతోమంది వ్యాపార రీత్యా తాము పనులు చేసుకుంటూ వారి లాభాల్లో లేదా వ్యాపారాల్లో తనకు డబ్బులు ఇవ్వడానికి చాలామంది వస్తున్నారని అలాంటి వారి డబ్బులను తిరస్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే శంకర్ ధైర్యంగా ప్రకటించడం విశేషం. ఎవరో కొందరు తనకు నెలకు లక్ష రూపాయలు ఇస్తామని వచ్చారని దానిని తిరస్కరించాలని ఆ డబ్బులేవు మంచి పనులకు మీ ప్రాంతంలో వినియోగించాలని పంపించినట్లు తెలిపారు. అధికారం హోదా పదవులు శాశ్వతం కాదని మనం చేసే మంచి పనులు మంచి నిర్ణయాలు మనం ఎల్లకాలం కాపాడతాయని శంకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో తాను గెలిచాక ఏ ఒక్క కంపెనీ నుండి డబ్బులు ఇస్తామని చెప్పిన ఒప్పుకోలేదని, ఖర్చులకు మరికొందరు ఇస్తామని ఇంటి చుట్టూ తిరిగినా తిరిగి పంపించామని ఇవ్వ అవసరాల కోసం వారు చేసే తప్పుల్లో తనను భాగస్వాములుగా చేసినందుకు వస్తుంటారని అలాంటి వారిని పంపించేస్తానని ఎమ్మెల్యే శంకర్ ఎంతో ధైర్యంగా నిజాయితీగా ప్రకటించారు. తాను ఎమ్మెల్యేగా ఉండి ఏ కంపెనీ వారి వద్ద ముక్కుపిండి వసూలు చేయలేదని, అందరిలా పీడించితిని మనస్తత్వం నాది కాదని దేవుడు కూడా అది మెచ్చడని బ్రతికినన్ని దినాలు తనకు నిజాయితీగా నిబద్ధతగా బతకాలని ఉందని అన్నారు. ఎమ్మెల్యే చెప్పిన మాటలు విన్నాక అక్కడ ఉన్న ప్రజలు ప్రజాప్రతినిధులు జర్నలిస్టులు అవాక్కయ్యారు. ఎమ్మెల్యే ఎంతో ధైర్యంగా కుండబద్దలు కొట్టినట్టు చెప్పే విషయాలు విని పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టారు. కొందరు కంపెనీల యజమానులను పీడించి పిప్పి చేసి తిన్నారని తనది ఆ నైజం కాదంటూ ప్రకటించారు. వసూళ్లకు తాను వ్యతిరేకినని స్పష్టం చేశారు. అదేవిధంగా ఈ సమావేశంలో ప్రముఖ వ్యాపారవేత్త నాగిళ్ల గోపాల్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్మన్ కే నరేందర్, అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాల రాజు, మాజీ జెడ్పిటిసిలు శ్యాంసుందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, విశాలా శ్రావణ్ రెడ్డి, జర్నలిస్టు కేపీ, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి, పీనమని శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి విశాల, అగనూర్ విశాల కృష్ణవేణి లతా శ్రీశైలం గౌడ్, అరుంధతి రెడ్డి ఇంకా తదితరులు విరాళాలు ప్రకటించారు. అదేవిధంగా ఏలికట్ట శివారులోని ఆయా పరిశ్రమల యజమానులు స్వచ్ఛందంగా కార్యక్రమానికి విచ్చేసి త్వరలో అమ్మవారి దేవాలయానికి అభివృద్ధి విరాళాలు ఇస్తామని ప్రకటించడం విశేషం. అయితే ఎమ్మెల్యే మాత్రం ఏ కంపెనీ వారు తనకు ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన పనిలేదని సభలో చెప్పడం గమనార్హం. ఈ కార్యక్రమంలో అంబా భవాని మాత దేవాలయం చైర్మన్ ముత్యాల రాజు మాజీ జెడ్పిటిసిలు మామిడి శ్యాంసుందర్ రెడ్డి వెంకట్ రామ్ రెడ్డి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కొందుర్గు పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు అంగనూరు విశాల విశ్వం లత శ్రీ శ్రీశైలం గౌడ్ కృష్ణవేణి నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్తా రఘునాయక్ చెంది తిరుపతి రెడ్డి అంజయ్య గౌడ్ శ్రీను నాయక్ ముబారక్ అలీ ఖాన్ ఖదీర్ ఆలయ కమిటీ డైరెక్టర్లు నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధి పనులలో అధికారుల నిర్లక్ష్యం....!

- కాలువ తోవ్వారు కల్వర్టు మరిచారు.....!
- అశోక్ నగర్ కాలనీలో మూడు నెలలు అవుతున్న పూర్తికాని కల్వర్టు నిర్మాణ పనులు.....
- కల్వర్టు నిర్మాణ గుత్తేదారుడు పై చర్యలు తీసుకోవాలి......!
- సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 22, ఓ పక్క వర్షాలు వరదలతో పట్టణంలో విష జ్వరాలు వ్యాపిస్తుంటే అధికారుల తీరులో మాత్రం మార్పు రాకపోవడంతో అభివృద్ధి పనులలో తీవ్ర జాప్యం నెలకొని స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి ఆరోపించారు. శుక్రవారం సిపిఐఎం 11 వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా పట్టణంలోని అశోక్ నగర్ రాఘవేంద్ర హోటల్ సందులో కల్వర్టు నిర్మాణం కోసం కాలువ తవ్వి సుమారు రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఆ పని పూర్తి కాకపోవడంతో మురుగు నీరు చేరి దోమలు పందులు సైరవిహారం చేస్తున్నాయని స్థానిక ప్రజలు సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా ఎం.వి నర్సారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులు కాంటాక్ట్ తీసుకునే గుత్తేదారుడు సకాలంలో పనులు పూర్తి చేయకపోతే అనేక రకాల సమస్యలు తలెత్తుతాయని అన్నారు. కలవటం నిర్మాణం కోసం కాలువతవి రెండు నెలలు అవుతున్న ఇప్పటికీ పూర్తి చేయని గుత్తేదారులపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్టర్లపై ఉన్న ప్రేమ అధికారులకు ప్రజలపై లేదా అని ఆయన అన్నారు అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్లు ఇస్తా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని వెంటనే అశోక్ నగర్ కల్వర్టును పూర్తి చేయకపోతే ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని నర్సారెడ్డి హెచ్చరించారు.

అశోక్ నగర్ కాలనీలో అనేక రకాల సమస్యలు పేరుకుపోతున్న కనీసం అధికారులు ఎవరు అటువైపు వచ్చింది పరిస్థితి కూడా లేదని అన్నారు వెంటనే పంచాయతీ అధికారులు కాలనీలో పర్యటించి పారిశుద్ధ పనులను చేపట్టాలని నిర్మాణాలు ఉన్న కల్వర్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట్రామా రావు పారెల్లి సంతోష్ కుమార్ శాఖ కార్యదర్శి పుణ్యవతి జిల్లా కమిటీ సభ్యురాలు వై పూర్ణిమ నాయకులు ఘనపతమ్మ గుండ్ల రాణి సూరమ్మ సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఇదిగో తెల్ల చీర..ఇదిగో మల్లెపూలు అంటూ మళ్ళీ కేపీ పాట...

- కృష్ణ గారి పాటకు కేపీ డ్యాన్స్
- కేపీ మ్యూజిక్ తో మరో ఆరంగ్రేటం.
- కేపీ మ్యూజిక్ చానెల్ లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- పాటలు విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- హాజరైన షాద్ నగర్ ప్రముఖులు..జర్నలిస్టులు..
- అంగరంగ వైభవంగా మొబైల్ అడ్డాలో ఛానల్,పాట ఆవిష్కరణ కార్యక్రమం
- హాజరైన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, శివశంకర్ గౌడ్,మాజీ జెడ్పిటిసిలు వెంకటరామిరెడ్డి,తాండ్ర విశాల
- విశిష్ట అతిథులుగా కృష్ణ అభిమానులు కస్తూరి రంగనాథ్,తాండ్ర శ్రవణ్ రెడ్డి..



సి కే న్యూస్ షాద్ నగర్: ఆగస్టు 22:ప్రతిభ ఉండి మంచి ఉదేశ్యం ఉంటే సమాజంలో ఎవరైనా రాణించవచ్చని అందుకు చక్కని ఉదాహరనే హలో షాద్ నగర్ మీడియా గ్రూప్,వార్త దినపత్రిక నియోజకవర్గం ఇంచార్జి సీనియర్ జర్నలిస్ట్ కేపీ(ఖాజా పాషా) అంటూ గుర్తు చేశారు నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...డ్యాన్స్ మాస్టర్ కొనిజేటి రాజు నృత్య దర్శకత్వంలో సీనియర్ నటుడు,స్వర్గీయ కృష్ణ గారి ఊరికి మొనగాడు చిత్రంలోని ఇదిగో తెల్ల చీర.. ఇదిగో మల్లెపూలు అనే పాటకు సంబందించిన మ్యూజిక్ కు ను షాద్ నగర్ అడ్డా మొబైల్ దుకాణంలో నియోజకవర్గం ఎమ్మెల్యే శంకర్,మాజి ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీఖాన్ బాబర్,శివశంకర్ గౌడ్,మాజీ జెడ్పిటిసిలు వెంకటరామిరెడ్డి,తాండ్ర విశాల,విశిష్ట అతిథులుగా కృష్ణ అభిమానులు కస్తూరి రంగనాథ్, తాండ్ర శ్రవణ్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, బాలరాజ్ గౌడ్, ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, గిరిజన నేత రఘునాయక్, మహమ్మద్ ఇబ్రహీం,జర్నలిస్ట్ మిత్రుల సమక్షంలో ఛానల్ ను ప్రారంభించి,ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే కేపీ ని కొనియాడుతూ,ప్రశంసించారు.అరవై నాలుగు కళలలో సంగీతం కూడా ఒక కళ అని గుర్తు చేశారు.కేపీ ఒకవైపు జర్నలిస్ట్ గానే కాకుండా కవిగా,సమాజ సేవకుడిగా మరోవైపు కళాకారుడిగా తనదైన శైలిలో ప్రయాణం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని మరోసారి కొనియాడారు.ప్రతి ఒక్కరిలో ఏదో కల ఉంటుందని,ఆ కలలు గుర్తించి ఇక సమాజానికి అటు కుటుంబానికి ఉపయోగపడేలా చేసుకోవడమే మనలోని అసలైన వ్యక్తిత్వానికి నిదర్శనమని అన్నారు.కళాకారుల కోసం నా వంతుగా పాత్ర పోషిస్తూ వారి క్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే శంకర్ హామీ ఇచ్చారు...

# అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలి

- కంసాన్ పల్లి ఘనంగా బోనాల ఉత్సవాలు
- ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్



సి కే న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 22:షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలో శుక్రవారం మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ పర్వదినాలలో ముఖ్యంగా ఆషాడం, శ్రావణ మాసాలలో తెలంగాణ ప్రజలు జరుపుకునే బోనాల ఉత్సవాలు ప్రత్యేకమని, గ్రామ దేవతలను పూజిస్తే సకల శుభాలు కలుగడంతో పాటు పాడి పంటలు పుష్కలంగా పండుతాయి అని అభిప్రాయపడ్డారు. గ్రామంలో వర్గాల ప్రజలు బోనాల ఊరేగింపులో పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు వీరేశం గుప్తా, వెంకట్ రెడ్డి, యాదయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చందు నాయక్, బాలరాజు, వెంకటయ్య, తోట్ల బాలరాజ్, రామకృష్ణ రెడ్డి, మల్లేష్, శివ, వద్దే కృష్ణ, హనుమంతు, మొయినోద్దీన్, ఆవ జంగయ్య, నర్సింలు గౌడ్, మల్లేష్ గౌడ్, ఆవ కృష్ణ, వద్దే యాదయ్య, చెన్నయ్య గౌడ్, రమేష్, గణేష్ గౌడ్, సత్యం, శివకృష్ణ, మిద్దె కృష్ణ, మహేష్ గౌడ్, గొడుగు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




సి కె న్యూస్ వినాయక చవిత పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని నారాయణఖేడ్ డిఎస్పీ వెంకట్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ మత పెద్దలతొ శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఎక్కడో జరిగిన సంఘటనలు సోషల్ మీడియాలో చూసి శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దని పేర్కొన్నారు. సౌండ్ సిస్టమ్స్ తో ఇరువురికి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు.

# అప్పుల బాధతో వ్యక్తి, ఆత్మహత్య



ఆగస్టు 22 (సీ కే న్యూస్) చేగుంట :అప్పుల బాధలతో తిరుపతి ఆంజనేయులు, తండ్రి రాములు, వయసు 49 సం, వృత్తి వ్యవసాయము, గ్రామం పోతాన్ పల్లి, వివరాల ప్రకారం, తన ఇంటి నిర్మాణం కోసం అప్పులు చేసి అట్టి అప్పులు ఎలా తీర్చాలో తరచు బాధపడుతూ ఉండెవాడు తేదీ 20.8 2025 నాడు ఉదయం 11 గంటలకు తన వ్యవసాయ పొలం వద్దకు వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్ళినాడు రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోయేసరికి చుట్టుపక్కల మరియు బంధువుల వద్ద వెతుకుతుండగా శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో తన వ్యవసాయ పొలము పక్కన ఉన్న పోతన్ పల్లి, అటవీ ప్రాంతంలో తన వద్ద ఉన్న టవల్ తో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు, ఇట్టి విషయంలో మృతుని పెద్ద కుమారుడైన తిరుపతి శేఖరు, ఫిర్యాదు మేరకు చేగుంట సబ్ ఇన్స్పెక్టర్ చైతన్యకుమార్ రెడ్డి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు

# సుంకిశాల గ్రామంలో పనుల జాతర కార్యక్రమం ప్రారంభం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 22. యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో పనుల జాతర కార్యక్రమం గ్రామ సెక్రెటరీ రమేష్ పాల్గొని గ్రామ పెద్దలు ఈతాప రాములు చెరుకు శివయ్య గౌడ్ సమక్షంలో ఘనంగా పనుల జాతర ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్ . జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈతాప రాములు . జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహ గ్రామ పెద్దలు. తుమ్మల సత్తిరెడ్డి కొండే కిష్టయ్య రాచమల్ల శంకరయ్య పోలేపల్లి బాలకృష్ణ మొగిలిపాక ఎల్ల%శీ% స్వామి . ఎడవెల్లి రాములు ఫీల్డ్ అసిస్టెంట్ జంగయ్య అంగన్వాడి టీచర్ కలమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# దాసిరెడ్డిగూడెంలో ఉపాధి హామీ పనులపై గ్రామసభ.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 22. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ లో శు క్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన ఉపాధి హామీ పనులపై గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 2025 -20 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్త పనులు గుర్తింపుకై గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ టెక్నికల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా కమ్యూనిటీ సముదాయాలు పశువుల కొట్టాలు కోళ్ల మేకల షెడ్లు ఇంకుడు గుంతలు పండ్ల తోటలు చిన్న సన్న కారు రైతులకు సబ్సిడీపై అందజేయడం జరుగుతుందని రైతులు భూమి పట్టా పాస్ బుక్. జిరాక్స్ పోస్ట్ ఆఫీస్ పాసు బుక్. జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ ఫోటో జతచేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు ఈ గ్రామసభలో గ్రామ నాయకులు మాజీ ఉప సర్పంచులు పాలోజు రాజయ్య బాలగోని మల్లయ్య గోద అచ్చయ్య కాటం గణేష్ బాలగొని బిక్షపతి దాసరి శ్రీను దంతూరి శంకరయ్య రాపోలు మల్లయ్య నారి సత్తయ్య పత్తేపు లక్ష్మయ్య అంగన్వాడి టీచర్ రాపోలు సునీత ఆశా కార్యకర్త పాలోజు సంతోష ఫీల్డ్ అసిస్టెంట్ కందుల సునీత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





సంగారెడ్డి జిల్లా:సీ కే న్యూస్ :కల్హేర్ మండలం కిస్టాపూర్ సొసైటీపై కాంగ్రెస్ నాయకులు కక్ష కడుతున్నారని %ఙూజూ% చైర్మన్ కృష్ణగౌడ్ ఆరోపించారు. నారాయణఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన, పాలన చేతకాక కాంగ్రెస్ నేతలు మాజీ ఎమ్మెల్యేపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.
ఎమ్మెల్యే హోదా మర్చిపోయి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన కృష్ణగౌడ్%ఔ% "అవినీతి చేస్తే ప్రభుత్వం కాంగ్రెస్దే%ఔ% దమ్ముంటే నిరూపించండి" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు.
కిస్టాపూర్ సొసైటీపై ఆరోపణలు రాజకీయ వేడి రగిలిస్తున్నాయి.

## వలిగొండ లోతుకుంట ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 22.

హాస్టల్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
వలిగొండ మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ హాస్టల్ల ఎస్ఓ ను మార్చాలి
ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు

వలిగొండ ఆదర్శ పాఠశాలల్లోని బాలికల వసతి గృహాన్ని ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు హాస్టల్లో వార్డెన్ లేక సమస్యలు చెప్పుకోవడానికి ఎస్ ఓ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు అదేవిధంగా హాస్టల్లో కరెంటు సౌకర్యం లేక చీకట్లో ఉండాల్సిన పరిస్థితి ఎదురవుతున్నాయి అన్నారు మండలంలో ఉన్న మండల అధికారులు పర్యటనకు వస్తావున్నారు పోతావున్నారు కానీ సమస్యలు మాత్రం అలాగే మిగిలిపోయిన పరిస్థితి ఉందన్నారు హాస్టల్లో కనీసం మిక్సీ గ్రైండర్ వాటర్ సౌకర్యం చుట్టూ పక్కల పరిశుభ్రత లేకుండా అక్కడ ఉండాల్సిన కేర్ లేకుండా నానా రకాలుగా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటా ఉన్నారు అధికారులు వలిగొండ మోడల్ స్కూల్ ను గాలికి వదిలేసిన పరిస్థితి ఉందన్నారు బాధ్యులుగా ఉన్న ఎస్ఓ హాస్టల్ కి వచ్చిన దుస్థితి లేదన్నారు గత సంవత్సరంలో వచ్చిన విద్యార్థులు ఈ సంవత్సరంలో వచ్చిన విద్యార్థులు ఇప్పటికి ఎవరు ఒక్కసారి ఎస్ ఓ ను చూసిన పాపమే లేదన్నారు వెంటనే జిల్లా కలెక్టర్ గారి జోక్యం చేసుకొని వలిగొండ లోతుకుంట హాస్టల్ సందర్శించాలన్నారు హాస్టల్ సంరక్షణలో నిర్లక్ష్యం వాయిస్తా ఉన్న ఎస్ఓపై చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్, నాయకులు సాయి వినయ్ ఫాతిమా భవాని చందు తదితరు విద్యార్థులు పాల్గొన్నారు

## జాతీయ రహదారి 930%ు% రోడ్డు విస్తరణ లోపాలపై చర్యలు తీసుకోవాలి -సిపిఐ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 22.

భీమలింగం కాల్వ ద్వారా చివరి వరకు సాగునీరు అందించాలి– సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్

ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారికి ఈరోజు సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ వినతిపత్రం అందజేసి ఈ సందర్భంగా మాట్లాడారు...
మండలంలోని జాతీయ రహదారి 930%ు% కి వలిగొండ నుండి తొర్రూరు వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో నాణ్యత లేకుండా రోడ్డు పనులు జరుగుతున్నాయి డ్రైనేజీ, రోడ్డుకు ఇరువైపులు ఉన్న బావులకు సైడ్ వాళ్ళు లేనందున ప్రమాదాలకు అంచున ఉన్నాయి అలాగే గ్రామాలలో రోడ్డుకు ఇరువైపులా జాలీలు నిర్మించడం వల్ల గ్రామంలోని ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంటనే హై బ్రిడ్జిలు ఏర్పాటు చేయించేలా, నాణ్యత లోపాల పైన ప్రభుత్వం వి.డి.బి కన్స్ట్రక్షన్ పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులను కోరారు...
ప్రధానంగా భీమలింగం కాల్వ గత 30 సంవత్సరాలుగా అనేక సమస్యలతోనే పూర్తికాలేక చివరి వరకు సాగునీరు అందడం లేదు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన భీమలింగం మరమ్మత్తులు చేపట్టి షట్టర్లు, సిసి నిర్మాణం చేపట్టి చివరివరకి సాగునీరు అందించి ఈ ప్రాంత రైతంగన్ని ఆదుకోవాలని కోరారు...

## శీలం సాయి బాబా మృతదేహానికి నివాళులర్పించిన 48వ డివిజన్ బి ఆర్ యస్ నాయకులు



సి కె న్యూస్ ప్రతినిధి:స్థానిక 48వ డివిజన్ వెంకటేశ్వర నగర్ నివాసితులు శీలం సాయి బాబా (53) అనారోగ్యంతో మృతి చెందారు వారి మృతి వార్త తెలిసిన వెంటనే బి ఆర్ యస్ జిల్లా నాయకులు తోట రామారావు తనయుడు తోట రమేష్ వారి ఇంటి వద్దకు చేరుకొని వారి మృతి పై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ రోధిస్తున్న భార్య సుధాను ఓదార్చి
వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మీ కుటుంబానికి మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మృతుడి పార్టీవ దేహం పై పూలమాలతో నివాళులర్పించి దహన సంస్కరణ నిమిత్తం
5,000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. నివాళులర్పించిన వారిలో డివిజన్ బి ఆర్ యస్ నాయకులు వంగాల వెంకట్,అధ్యక్షులు చేతి కృష్ణ, డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, బాబా, రవీందర్,నవీన్, మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికే ఆదర్శంగా అద్భుత నిర్మాణం.

- తెలంగాణ ఖ్యాతిని పెంచేలా యూనివర్సిటీ నిర్మాణం.
- మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటి దేశానికి తలమానికంగా నిలవాలి.
- అత్యాధునిక సౌకర్యాలతో 300 ఎకరాలలో నిర్మాణం.
- అన్ని మౌళికసదుపాయాలతో యూనివర్సిటీ ప్లాన్.
- త్వరలోనే సీఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభోత్సవ వేడుక.
- అధికారులతో వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 22,ప్రపంచానికే మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని (కొత్తగూడెం)ఆదర్శంగా నిర్మించేలా అద్భుత ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలోని మంత్రి చాంబర్ లో ప్రముఖ ఆర్కిటెక్ ఉష రూపొందించిన కొత్తగూడెం మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ నిర్మాణ ప్లాన్ ను వైస్ ఛాన్స్ లర్ శ్రీమతి యోగితారాణా ఇతర అధికారులతో కలిసి మంత్రి తుమ్మల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికే తెలంగాణ రాష్ట్రంలోని మన్మోహన్ సింగ్ యూనివర్సిటీ తలమానికంగా నిలిచేలా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో, అన్ని మౌళిక సదుపాయాలతో యూనివర్సిటీ నిర్మించేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎక్కడ కూడా లోటు పాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాలతో పకడ్బందీగా ప్లాన్ ను రూపొందించాలని మంత్రి సూచించారు. విద్యార్థులు, లెక్చరర్లు అసౌకర్యం లేకుండా విశాలమైన తరగతి గదులు, హాస్టల్లు, గ్రంథాలయాలను నిర్మించాలన్నారు. ఆర్కిటెక్ తయారు చేసిన డిజైన్లను ముఖ్యమంత్రికి త్వరలోనే చూపించి, ఆయన ఆదేశాలకు అనుగుణంగా డిజైన్లను ఆమోదం తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే ప్రారంభోత్సవ వేడుక నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. మీదుగాఈ విషయమై భద్రాద్రి కొత్తగూడం కలెక్టర్ తో మాస్టర్ ప్లాన్ గురించి మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భవనాలలోనే తాత్కలికంగా తరగతులు నిర్వహించాలని, హాస్టల్ భవనాలకు మరమ్మత్తులు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 3 సంవత్సరాలలో యూనివర్సిటీ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ దేశంలోనే మొట్టమొదటి యూనివర్సిటీ అని.. ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా, దేశానికే తలమానికంగా ఆకర్షనీయమైన డిజైన్లతో దీనిని నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ 300 ఎకరాల విశాల ప్రాంతంలో రూపుదిద్దుకోని, అత్యున్నత ప్రమాణాలతో వేలాది మందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారనుందని మంత్రి పేర్కొన్నారు. ఈ యూనివర్సిటీ ద్వారా వేలాది మంది యువ శాస్త్రవేత్తల దేశ భవిష్యత్తుకు బాటలు వేసే అవకాశం ఏర్పడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ నిర్మాణంతో వేలాదిమంది విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారుచేసే అవకాశాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు. మంత్రి తుమ్మల ప్రత్యేక కృషి... మైనింగ్ కళాశాలను విశ్వ విద్యాలయంగా మార్చడంలో మంత్రి తుమ్మల కృషి అపారం. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వ విద్యాలయంగా మార్చడంలో కీలక భూమిక పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు కు ముఖ్యమంత్రిని ఒప్పించి కృతకృత్యులయ్యారు. ప్రపంచానికే తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయం కీర్తి ప్రతిష్టలు చాటేలా మంత్రి తుమ్మల విశేష కృషి చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఒప్పించి విశ్వవిద్యాలయంగా మార్చడంలో, బిల్లు ఆమోదించడంలో తుమ్మల చూపిన చొరవ మరువలేనిది. ఖమ్మం జిల్లా ప్రతిష్టను ప్రపంచానికి చాటి చెప్పేలా విశ్వవిద్యాలయాన్ని నిర్మించాలనే దృఢ సంకల్పంతో మంత్రి తుమ్మల అలుపెరుగని పోరు చేస్తున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లనే యూరియా కొరత

- కేంద్రంపై అసత్య ప్రచారాలు చేయవద్దు
- యూరియా సరఫరాపై రైతుల సమక్షంలో చర్చకు సిద్ధం
- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి



సి కె న్యూస్ ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని, కేంద్రంపై అసత్య ప్రచారాలు చేయ
్వవద్దని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని
ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహజంగానే ఆగష్టు నెలలో యూరియా అవసరం ఎక్కువగా ఉంటుందన్నారు. యూరియా కొరత ఉందని, అడిగినంత కేంద్రం సరఫరా చేయలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కృత్రిమ కొరత సృష్టించడం వల్లనే యూరియా కొరత ఏర్పడిందన్నారు. గత ఖరీఫ్, రబీ సీజన్‌లో 12.47 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం సరఫరా చేసిందని, 10.43 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను విక్రయించారని అన్నారు. 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్‌తో ఈ ఏడాది వ్యవసాయ సీజన్ ప్రారంభమైందన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే విమర్శలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత జిల్లా ఖమ్మంలో గత ఏడాది కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరగలేదని, యూరియా వాడకం మాత్రం 3 వేల టన్నులు అదనంగా విక్రయించారని వ్యవసాయాధికారులు చెబుతున్నారని అన్నారు. ఈ యూరియా ఎక్కడుందని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెట్‌లో ఉందా, లేక అవసరం ఉన్నా లేకపోయినా రైతులు కొనుగోలు చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎప్పుడూ కూడా బ్లాక్ మార్కెట్, మాఫియా ఉంటుందన్నారు. వీటిని కాంగ్రెస్ ప్రభుత్వం నియంత్రించలేదన్నారు. రసాయనిక ధరలు పెరిగినా యూరియా బస్తాను రూ.266 రూపాయలకే కేంద్రం ఇస్తోందన్నారు. 2300 రూపాయల సబ్సిడీని కేంద్రం భరిస్తోందన్నారు. ఈ యూరియాను రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయలేక చేతులెత్తేసి కేంద్రంపై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ 11 ఏండ్లలో యారియా కోసం రైతులు క్యూలో నిల్చున్న పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి నచ్చిన జిల్లాలో, ప్రదేశంలో కేంద్రం చేసిన యూరియా సరఫరాపై చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. అవసరానికంటే ఎక్కువగా యూరియాను విక్రయించారా లేదా అన్నది తుమ్మల సమాధానం చెప్పాలన్నారు. మార్క్‌ఫెడ్‌పై ప్రభుత్వానికి నియంత్రణ లేదన్నారు. ప్రయివేట్ వ్యాపారులను నియంత్రించలేకపోయారని విమర్శించారు. దీని వల్ల యూరియా కృత్రిక కొరత ఏర్పడిందన్నారు. దీనికి ప్రభుత్వ వైఫల్యమే కారణమన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక ఏదో సాకు చూపుకుంటూ మోదీ ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కేంద్రం ఎంత సరఫరా చేయాలో, ఎంత సరఫరా చేశారో, యూరియా అవసరం ఎంత ఉందో తదితర విషయాలపై రైతుల మధ్యలో చర్చించేందుకు బిజెపి కిసాన్ మోర్చా సిద్ధంగా ఉందన్నారు. ఈ సవాల్‌ను స్వీకరించాలన్నారు. రామగుండం కర్మాగారాన్ని ఆరు వేల కోట్లతో పునరుద్ధరించారన్నారు. యూరియా ఎంత కావాలో ఈ ప్రభుత్వానికి తెలియదని విమర్శించారు. రైతుల విషయంలో బిజెపి ప్రభుత్వానికి ఎవ్వరూ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి పంటల బీమా పథకాన్ని నాడు కేసిఆర్, ఇప్పుడు రేవంత్‌రెడ్డి అమలు చేయడం లేదన్నారు. రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం అండగా ఉంటుందని, గోబెల్స్ ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా నాయకులు భూక్యా శ్యామ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ కూసుమంచి మండలాల్లో రాజ్యాంగ రక్షణ దళ చైతన్య యాత్ర

- గ్రామ గ్రామాన రాజ్యాంగ రక్షణ దళ కమిటీలు నిర్మాణం చేయాలి
- రాజ్యాంగ రక్షణ దళ చైతన్య యాత్ర బృందం

సి కె న్యూస్ ప్రతినిధి: భారత రాజ్యాంగ పరిరక్షణ చైతన్య యాత్ర,కూసుమంచి మండలంలో మద్దులపల్లి, పొన్నెకల్లు, గ్రామం నుండి కూసుమంచి, పాలేరు , రాజుపేట, కుసుమంచి, పెరికసింగారం, గట్టుసింగారం, కల్లూరు గూడెం ,ఈశ్వర మాదారం, గ్రామాలు మండలంలోని వివిధ గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ సమితి చైతన్య యాత్ర నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ,భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి, జిల్లా బాధ్యులు, సిహెచ్ కనకయ్య ,దాసరి శ్రీనివాస్ ,దామల సత్యం ,మల్లెపల్లి లక్ష్మయ్య ,టి శ్రీనివాస్ ,చైతన్య యాత్ర మిత్రబృందం వారు కూసుమంచి మండలంలోని మండల వ్యాప్తంగా యాత్ర నిర్వహించడం జరిగింది ఈ యొక్క యాత్రకు విశేష ఆదరణ లభిస్తూ ప్రజలు మమేకమైతు ఇంకా ఇలాంటి యాత్రలు కొనసాగాలని ఇలాంటి వివిధ యాత్రలు చేపట్టాలని ప్రజలు ఉత్సాహపడుతున్నారు కాబట్టి వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మళ్లీ రేపు కూసుమంచి మండలంలో మిగిలిపోయిన గ్రామాల్ని పర్యటిస్తున్నట్లు చైతన్య యాత్ర బృందం తెలియజేసినారు





## పెబ్బేరులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి...

బిజెపి నాయకుల ర్యాలీ...




పెబ్బేరు ఆగస్టు22 (సి కే న్యూస్)
పెబ్బేరులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. రోడ్డు విస్తరణ, ఇంటి స్థలాలు,డ్రైనేజీల నిర్మాణం,పారిశుద్ధ్య కార్య క్రమాలు,డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, మోడల్ స్కూల్,పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లే సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా రెండోసారి కూనంనేని ఎన్నిక.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 22,కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మేడ్చల్ జిల్లా గాజులరామవరంలో మూడు రోజులపాటు జరిగిన మహాసభలో కూనంనేని ఎన్నికయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కూనంనేని ఐదు దశాబ్దాలుగా సీపీఐలో కీలకపాత్ర పోషిస్తున్నారు. 2005 నుంచి 2009 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2009లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావుపై ఎమ్మెల్యేగా గెలిశారు. తిరిగి 2023లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎన్నికై ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా గడిచిన మూడేళ్లలో రంగారెడ్డి, వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, మేడ్చెల్, మహబూబాబాద్ జిల్లాలో అనేక భూపోరాటాలు నిర్వహించి ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు, సాగుభూమిని పంపిణి చేశారు. వామపక్షం నుంచి ఒకేఒక్క శాసనసభ్యుడిగా ఉన్న కూనంనేని అసెంబ్లీ సమావేశాల్లో ఆయన చేసిన ప్రసంగాలు, సమస్యల ప్రస్తావన కూనంనేనికి వివిధ వర్గాల నుంచి ప్రసంశలు అందుకుంటున్నారు. 2023లో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిపిఐ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘంగా గెలుపొందడంలో, కొత్తగూడెం నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు గెలిపించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. కూనంనేని రెండో సారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికకావడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం చేశారు.

## ముగ్గురు దొంగలను పట్టుకున్న పోలీసులు..

- రిమాండ్ నిమిత్తం కోర్టు హాజరపరిచిన ఎస్ఐ కూచిపూడి జగదీష్.




సీకే న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు/ఆగస్టు 22. తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన మహమ్మద్ ముజిబ్ అహ్మద్ తన వ్యవసాయ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి ఇనప గేటు అమర్చడంతో ఆ గేటు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని గతంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అలాగే దమ్మాయిగూడెం - తిరుమలాయపాలెం నేషనల్ హైవేపై ఉన్నటువంటి గుర్తులను సూచించే సైన్ బోర్డులను దొంగిలించారని మరో ఫిర్యాదు రావడంతో రెండు ఫిర్యాదులపై దర్యాప్తు చేయడం జరిగింది.. కేసు విచారణలో ఉండగా తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తన సిబ్బందితో తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సంత రోడ్లో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనమానస్పదంగా వెళుతున్న ట్రాలీ వ్యాన్ ను తనిఖీలు చేయగా ఇనుప గేటు, గడ్డపారలు, పారలు మరియు సైన్ బోర్డులను గుర్తించారు.. అనంతరం వారిని విచారించగా నేరాన్ని ఒప్పుకోవడం జరిగిందని ఎస్సై కూచిపూడి జగదీష్ ప్రకటనలో తెలియజేశారు. నిందితులు ముగ్గురు ఖమ్మం పట్టణంలోని బైపాస్ రోడ్డున వికలాంగుల కాలనీ కి చెందినవారని వారి పేర్లు ధనాగుల కోటేశ్వరరావు, ధనాగుల రేణుక గుర్తించారు.. దొంగిలించబడిన వస్తువులను రికవరీ చేసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచారు.

## అంబా భవానీ మాత ఆలయానికి జర్నలిస్ట్ ఖాజపాష (కేపీ) విరాళం..



సి కే న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 22:ఫరూఖ్‌నగర్ మండలంలోని అత్యంత పురాతన ఎలికట్ల అంబ భవానీమాత దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ అంబా భవాని మాత దేవాలయ అభివృద్ధి సమావేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పట్టణ సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా (కేపీ ) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎంతో గొప్ప చరిత్ర కలిగిన పురాతన ఎలికట్ల అంబ భవానీమాత దేవాలయానికి 21000/- వేల రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఖాజాపాషా కేపీ మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చి కొంగు బంగారంగా నిలిచే శ్రీభవానీమాతకు సేవ చేసుకునే భాగ్యం తనకు కలగడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం జర్నలిస్ట్ కెపిని మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు..

## లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలి....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి
- ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి
- పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు - 22:లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.

కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ శుక్రవారం పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ప్రస్తుతం మొదటి విడతలో 125 సభ్యులకు 2 పశువులు చొప్పున పాడి పశువులు కొనుగోలు చేస్తున్నామని అన్నారు.

పాడి పశువుల కొనుగోలు కోసం కొనుగోలు కమిటి లబ్దిదారులతో కలిసి వెళ్ళాలని, అక్కడ 2 నుంచి 3 రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నందున వసతి కోసం ముందస్తు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

పాడి పశువులు ఎక్కడి నుండి కొనుగోలు చేస్తాం, ఎంతకు కొనుగోలు చేస్తాం, రవాణా కు అయ్యే ఖర్చు, భీమా వంటి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారులకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాలని, దీనికి అనుగుణంగా పాడి పశువుల కొనుగోలు ప్రాంతాలను గుర్తించాలని అన్నారు.

జిల్లాలో ఉన్న వాతావరణం కు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చ. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని, కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే. నవీన్ బాబు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

సి కె న్యూస్ ప్రతినిధి: ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ లో ములుగు మండలం జగ్గన్న పేట గ్రామానికి చెందిన గుండెబోయిన చిన్న రాజయ్య కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు

ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ క్రింద సామాజిక, వ్యక్తిగత ఆస్తులను సృష్టించాలి..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఉపాధిహామీ పని చట్టరీత్యా కల్పించిన హక్కు
- పనుల జాతర-2025 కార్యక్రమంలో పూర్తయిన పనులు ప్రారంభించి, గ్రామసభ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగష్టు- 22:ఉపాధిహామీ పనుల క్రింద సమాజానికి, వ్యక్తులకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం బుడిదంపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పనుల జాతర-2025 కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఉపాధిహామీ క్రింద 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు అంగడాల నాగమణి కి చెందిన పౌల్ట్రీ షెడ్లు, 1 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు కేతినేని ద్రౌపది కి చెందిన క్యాటిల్ షెడ్డులను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఉన్న వ్యవసాయం, ఎంత మేర భూమి ఉన్నది, ఏ ఏ పంటలు పండిస్తున్నది, రైతు భరోసా ఖాతాల్లో జమ అయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పశు సంపద ను పెంచితే అదనపు ఆదాయంతో, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కలెక్టర్ తెలిపారు.

అనంతరం బుడిదంపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఉపాధిహామీ క్రింద చేపట్టిన పనులలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవాలు, చేపట్టాల్సిన పనులకు శంఖుస్థాపనలు పనుల జాతర-2025 కార్యక్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో పూర్తయిన పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్డులకు ప్రారంభోత్సవం చేశామన్నారు. ఉపాధిహామీ అనేది పని కల్పనకు చట్టరీత్యా ఉన్న హక్కని కలెక్టర్ అన్నారు. ఇంతకుముందు పూడికతీత తదితర పనులు ఉపాధిహామీ ద్వారా చేపట్టేవారని, కాలక్రమేణా సమాజానికి, గ్రామస్థులకు అందరికి ఉపయోగపడే పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్లాంటేషన్, పామాయిల్ తోటల పెంపకం, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు. ఉపాధిహామీ ద్వారా 262 రకాల పనులు పూర్తి ఉచితంగా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఇందులో



గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాంటేషన్, తోటల పెంపకం, రహదారులు, పౌల్ట్రీ, గేదెలు, మేకలు, గొర్రెల షెడ్లు, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన తదితరాలున్నాయన్నారు. మెటీరియల్, వేజ్ కాంపోనెంట్ ల ద్వారా 100 రోజుల పని కల్పిస్తున్నట్లు అన్నారు.

ఈ సంవత్సరం 67 కోట్ల రూపాయల వ్యయంతో ఉపాధిహామీ పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గ్రామానికి సంబంధించి అవసరమైన పనులు గ్రామసభ తీర్మానం తో చేపడతామన్నారు. గ్రామసభలు పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉపాధిహామీ పనుల నిర్వహణలో బుడిదంపాడు గ్రామం ఆదర్శంగా నిలవాలని, చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు.

వంద రోజుల ఉపాధిహామీ పని పూర్తిచేసిన వారిని, దివ్యా%శీ%గ ఉపాధిహామీ కూలీ పేరం రమాదేవిని ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్ లబ్ధిదారులు అంగడాల నాగమణి, కేతినేని ద్రౌపది లకు యూనిట్ కు సంబంధించి చెక్కులను కలెక్టర్ అందజేశారు.

గ్రామంలో సమస్యలు, పారిశుద్ధ్యం గురించి సంబంధిత అధికారులకు, కలెక్టర్ ఆదేశాలిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, ఎంపీవో శ్రీనివాస రెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సయ్య, బుడిదంపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐయుకేఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

కమ్మ కోమటి నాగేశ్వరరావు.

సి కె న్యూస్,తిరుమలాయపాలెం,ఆగస్ట్ 22:భూమిని నమ్ముకున్న వాడు ఎన్నటికీ చెడిపోడు అనేది పాతకాలపు నమ్మకంగా మారిపోయింది. గ్రామాలలో ఉంటూ భూమి పైనే ఆధారపడుతూ వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బ్రతకటం ఒక శాపంగా పరిణమిస్తున్న రోజులు దాపురించాయి. రైతు సంక్షేమమే ధ్యేయంగా వారి అభ్యున్నతికి ఏమి చేయడానికైనా వెనకాడమని పాలక పార్టీలు, ప్రభుత్వాలు, నాయకులు ఎంత చెబుతున్నా రైతులకు చేత నిచ్చేందుకు ఎన్నో కార్యక్రమాలు పథకాలు చేపడుతున్నామని చెబుతున్న రైతాంగ పరిస్థితుల్లో ఏమాత్రం మెరుగుదల కనపడకపోవడం బాధాకరమైన విషయం అని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ 25, 26, ఆగస్టు 2025న మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న రైతు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, శుక్రవారం తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో రాయల వెంకటనారాయణ భవనంలో గోడ పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ..అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చులు ప్రతిపాదికన అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు (ఎం ఎస్ పి) నిర్ణయించాలని, ఎం ఎస్ పి కి చట్టబద్ధత కల్పించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) తో కలిసి పని చేస్తున్నదని రైతు వ్యతిరేక మూడు నా చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2020లో సంవత్సరం పైగా ఢిల్లీలో ఎస్కేఎం ఆధ్వర్యంలో చరిత్రకమైన పోరాటం జరిగిందని. ఆ సందర్భంగా 1300 మంది రైతులు చనిపోయారని. పోరాట ఫలితాలు ప్రభుత్వం ఆ మూడు చట్టాలను రద్దు



చేసుకున్నప్పటికీ, కార్పొరేట్ అనుకూల మైకంలో ఉన్న మోడీ ప్రభుత్వం మరో రూపంలో జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం తీసుకొచ్చిందని దీనికి వ్యతిరేకంగా కూడా కలిసి పోరాడుతుందని నాగేశ్వరరావు అన్నారు.ఈ బహిరంగ సభకు కేచ్చుల రంగారెడ్డి, మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు. ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య. ఏఐయుకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్. మహాసభలకు ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్. కేజీ రామచందర్. ఏఐయుకేఎస్ జాతీయ కన్వీనర్ విమల్ త్రివేది. టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ. ప్రముఖ అడ్వకేట్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు కామ్రేడ్ టీ దామోదర్ రావు. ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం కృష్ణ. ఏఐయుకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాము. టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం అన్వేష్. రామచందర్. శ్రీ వెంకటేష్ తదితరులు పాల్గొంటారు. సభానంతరం అరుణోదయ కళాకారులచే కళారూపాలు ఉంటాయి రైతాంగం అంతా పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు రేపాకుల శివలింగం,జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు,పులుగుజ్జు వెంకటస్వామి, ఆరంపల్ల వెంకన్న,బానోత్ శంకర్,వడ్లమూడి వెంకయ్య,మీగడ సత్యం,నామ శ్రీను,గోపయ్య,బోసు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగించాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- పీఎం శ్రీ పాఠశాలపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -22:జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలకు కేటాయించిన నిధులు సమర్థవంతంగా వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.

కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పీఎం శ్రీ పాఠశాలలపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలోనీ పీఎం శ్రీ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, పాఠశాల నిర్వహణ గ్రాంట్ క్రింద మంజూరు చేసిన నిధులను వినియోగించిన తీరు వివరాలను అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు దేశంలో ఇతర ప్రాంతాల కళలు, సంస్కృతి పట్ల అవగాహన ఉండేలా కార్యక్రమాల అమలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలలకు అందించిన నిధుల వినియోగానికి సంబంధించి పిపిఏ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

యూత్, ఎకో క్లబ్ నిధుల వినియోగం జాగ్రత్తగా వాడాలని అన్నారు. న్యూస్ పేపర్, మ్యాగజైన్ పిల్లలకు అవసరమైనవి పాఠశాలలకు వేయించాలని అన్నారు. పాఠశాల నిర్వహణ గ్రాంట్ నుంచి చిన్న, చిన్న మరమ్మత్తు పనులు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగ పద్మజ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎల్.డి.ఎం., పీఎం శ్రీ పాఠశాల హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో పనుల జాతర..

రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా అడిషనల్ డిఆర్డిఓ బి శిరీష.





సి కె న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు, ఆగష్టు 22: తిరుమలయపాలెం మండల కేంద్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ డిఆర్డిఓ బి శిరీష హాజరయ్యి తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఒక కోళ్ల ఫారం ను, అదేవిధంగా పిండిప్రోలు గ్రామంలో ఒక క్యాటల్ షెడ్డు,సంత ప్రదేశంలో కమ్యూనిటీ టాయిలెట్ బ్లాకు ఆమె చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రజలకు ఆర్థిక భద్రతను అందించే ముఖ్య పథకమని అన్నారు. అనంతరం కొత్త పనులకు భూమి పూజ నిర్వహించి ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసిన ఉపాధి కూలీని,అదేవిధంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి మల్టీపర్పస్ వర్కర్ ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీలో ఆయా పంచాయితీ కార్యదర్శులు గ్రామ సభలు నిర్వహించి ఇదే విధమైన కార్యక్రమాలు చేయడం జరిగిందని ఎంపీడీవో సిలార్ సాహెబ్ ఓ ప్రకటనలో తెలియజేశారు.. ఈ కార్యక్రమంలోపిఆర్ ఏఈ ప్రఫుల్,ఏపీవో నరసింహారావు,ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రాము, సుజాత,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## షర్మిల మరోదారి వెతుక్కోవాల్సిందేనా?

# కాంగ్రెస్ లో కంఫర్ట్ గా లేరా?

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పునరాలోచనలో పడ్డారా? కాంగ్రెస్ లో కొనసాగితే ఇక రాజకీయ భవిష్యత్ ఉండదని ఆమె ఒక క్లారిటీకి వచ్చినట్లు తెలిసింది. అందుకే అప్పుడప్పుడు అలా వచ్చి ఇలా వెళు తున్నారంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎటు చూసినా కాంగ్రెస్ పార్టీకి రాజకీయ భవిష్యత్ లేదు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ కు దాదాపుగా నూకలు చెల్లినట్లే. అసలు ఓటు బ్యాంకు కూడా లేదు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం వైసీపీ అధినేత జగన్ కొల్లగొట్టుకుని వెళ్లిపోయారు. ఆ ఓటు బ్యాంకును తిరిగి సాధించడం మాత్రం జరిగే పని కాదు. ఒకవైపు అనాలోచితంగా రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్ ను క్షమించకూడదని ప్రజల్లో బలంగా సెంటిమెంట్ నాటుకుపోయింది.

**ఓటు బ్యాంకు లేక...**

అదే సమయంలో జగన్ పార్టీకి దాదాపు పదేళ్ల నుంచి అలవాటుపడిపోయిన ఓటు బ్యాంకు తిరిగి కాంగ్రెస్ వైపునకు చూసే ఛాన్స్ లేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన చేసిన తర్వాత ఎన్ని మార్పులు చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరకు వైఎస్ కుమార్తె అయిన షర్మిలను తెచ్చిపెడితే కనీసం కొన్ని సీట్లు అయినా రకపోతాయా? అని భావించి ఆమెకు పీసీసీ చీఫ్ పదవి ఇచ్చింది. అయితే గత ఎన్నికల్లో సేమ్ సీన్ రిపీట్ అయింది. షర్మిల కూడా పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఇక పార్టీ కేంద్ర నాయకత్వానికి కూడా ఆంధ్రప్రదేశ్ పై ఆశలు వదిలేసుకుంది. అందుకే పెద్దగా ఏపీ పాలిటిక్స్ ను పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదని అంటున్నారు.

**కాంగ్రెస నాయకులు కూడా...**

రాహుల్ గాంధీ ఓటు చోరీ అంటూ దేశమంతా అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావిస్తున్నప్పటికీ ఏపీ పేరును ఎత్తకపోవడం ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. మరొకవైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై కూడా చాలా మంది నేతలలో ఉన్న అపోహలు తొలిగిపోయాయంటున్నారు. షర్మిల తన పదవిని అడ్డం పెట్టుకుని కేవలం తన సోదరుడు జగన్ పై విమర్శలు చేయడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, వ్యక్తిగత విభేదాలకే పెద్దపీట వేస్తున్నారని అంటున్నారు. అందుకే పార్టీలో సీనియర్ నేతలు హర్షకుమార్, చింతామోహన్ వంటి నేతలు కూటమి ప్రభుత్వంపై గళం విప్పాల్సి వస్తుందంటున్నారు. ఈ సమయంలో వైఎస్ షర్మిల వేరే దారి వెతుక్కోవాల్సిందేనా? అన్న అభిప్రాయం ఆమె అనుచరుల నుంచి వినిపిస్తుంది. కాంగ్రెస్ లో ఎన్నాళ్లున్నా ఇంతే పరిస్థితి అని వారు షర్మిలకు నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. మరి వైఎస్ షర్మిల ఏం నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

## పిల్లలకు వాయిదా రోగం... పేరెంట్స్ ఇలా ఫాలో అవ్వండి..

# ఇక జన్మలో వాయిదా వేయరు..

కొంతమంది పిల్లలు ఏ పని కూడా సీరియస్ గా తీసుకోరు. టైంలోగా పూర్తి చేయరు. వాళ్లు అలా చేయడానికి కారణం.. మోటివేట్ చేసేవాళ్లు లేకపోవడం, సెల్ఫ్ డిసిప్లీన్, టైం మేనేజ్?మెంట్ స్కిల్స్ లేకపోవడం, బోర్ ఫీలవ్వడం. ఇలా అనేక రకాల కారణాలవల్ల పిల్లలు చేయాల్సిన పనిని వాయిదా?వేస్తుంటారు. అలా వేయకుండా ఉండాలంటే పేరెంట్స్? తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలుసుకుందాం.
చెప్పిన పని ఎందుకు చేయడం లేదు?' అని పిల్లల్ని అడగాలి. దానికి పిల్లలు ఏం చెబుతారో విని, సమస్య ఎక్కడ ఉందో తెలుసుకోవాలి. ఆ సమస్యకి సొల్యూషన్ చెప్పాలి. టైంకి పనులు చేయడం ఎంత ముఖ్యమో వివరంగా చెప్పాలి.
ఏ విషయమైనా పిల్లలు పేరెంట్స్? ను చూసి నేర్చుకుంటారు. కాబట్టి తల్లిదండ్రులు టైంకి పనులు చేస్తూ, వాళ్లకి ఇన్స్పిరేషన్ గా ఉండాలి.
మొదట్లో పిల్లలు చేయగలిగే పనులు చెప్పాలి. కష్టమైన పనులు చెబితే, వాళ్లు తమ వల్ల కాదని డీలా పడతారు. ఒక్కోసారి పనిచేసే ప్రయత్నం కూడా చేయరు.
ఇంటిపనుల్లో పిల్లల్ని సాయపడమనడం కొంత వరకు మంచిదే. అలాగని వాళ్లని అదేపనిగా ఒత్తిడి చేయకూడదు.
అలాగే, పిల్లలు ఏ చిన్న పని చేసినా కూడా మెచ్చుకోవాలి. దాంతో, వాళ్లకి ఏ పని అయినా చేయగలమనే కాన్ఫిడెన్స్ వస్తుంది.




పిల్లల పనిలో సహాయం అవసరమైతే, వారికి సహాయం అందించండి.
పిల్లల పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండి... వారు ఆ పనిని పూర్తి చేయగలరని నమ్మకం కలిగించండి
పిల్లలు పని చేయడానికి ప్రశాంతమైన ... కాన్సన్? ట్రేషన్? కలిగే వాతావరణం ఉండేలా చూడాలి.
పిల్లలతో మాట్లాడి వారు పనిని వాయిదా వేయడానికి గల కారణాలను తెలుసుకోండి. పిల్లలు పనిని వాయిదా వేస్తున్నట్లయితే, దాన్ని సరిచేయాల్సిందే.. పిల్లలు పనిని వాయిదా వేయడానికి గల కారణాలను అర్థం చేసుకోవడం మరియు దానిని పరిష్కరించడానికి కలిసి పనిచేయడం చాలా ముఖ్యం.. లేకపోతే వారి జీవితంపై వర్క్? వాయిదా ప్రభావం పడే అవకాశం ఉంది.

## ఇంటి చిట్కాలు : దోమలు, ఈగల గోల భరించలేకపోతున్నారా..

# వంటింటి చిట్కాలతో ఇలా తరిమికొట్టండి..!




దోమలు, ఈగలు చూడటానికి చిన్నవే అయినా వాటివల్ల వచ్చే ఇబ్బందులు మాత్రం అన్నీఇన్నీ కావు. ఎక్కడెక్కడో తిరిగొచ్చి అన్నం, కూరలపై వాలుతుంటాయ్?. ఈగలు.. గుయ్యి గుయ్యి మంటూ చెవిలో మోత మోగిస్తూ చిరాకుపెడుతుంటాయ్?.వానాకాలం ఏ మాత్రం ఏమరపాటుగా వా ఉన్నా డెంగీ, మలేరియా లాంటి జ్వరాలు చుట్టుముడతాయి. రకరకాల ఇన్ఫెక్షన్లు కూడా వస్తాయి. వీటి బారి నుంచి తప్పించుకోవాలంటే ఇంట్లోంచి దోమలు, ఈగల్ని వెళ్లగొట్టాలి.రసాయన ఉత్పత్తులకు చెక్? పెట్టి ఈగల్ని, దోమల్ని, ఇతర క్రిమికీటకాల్ని ఇంటి నుంచి పారదోలొచ్చు. అదెలాగంటే..
ఈగలు..

దోమలు.. గోల అంతా ఇంతా కాదు.. దోమకాటు ఒళ్లంతా సూది గుచ్చినట్టు ఉంటుంది. అవి తెచ్చిపెట్టే జబ్బులు, జ్వరాలు. వీటి బారినుంచి బయటపడటానికి ఎన్ని రకాల జెట్ కాయిల్స్, లిక్విడ్స్ వాడితే ఇంకో బాధ. వాటి తయారీలో వాడిన రసాయనాల వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి.
నిమ్మకాయ చెక్కల్లో లవంగాలు గుచ్చి దోమలు, ఈగలు తిరిగే చోట ఉంచాలిబంతిపూలలోని రెపెల్లెంట్ గుణాలు కూడా దోమలను తరిమేస్తాయి.తులసి, పుదీనా, లావెండర్ మొక్కల్ని పెంచితే ఈగలు ఇంటి దరిదాపుల్లో కనపడవు..తులసి, లవంగం రసాల్ని నీళ్లలో కలిపి ఇంట్లో స్ప్రే చేస్తే దోమలు రావు.ఒక కప్పు నీళ్లలో కొంచెం పుదీనా రసం వేసి స్ప్రే చేసినా... ఫలితం ఉంటుంది.ఈగలు ఎక్కువగా ఉన్నచోట కర్పూరం వెలిగించాలి.
నీళ్లలో ఒక స్పూన్ పసుపు కలిపి ఇల్లు శు
భ్రం చేస్తే ఈగలు, దోమలు రావు



# జ్యోతిష్యం : కర్కాటక రాశిలోకి శుక్రుడు

## ఏ రాశుల వారికి డబ్బు వస్తుంది.. పట్టిందల్లా బంగారం అవుతుంది

మేషరాశి: కర్కాటక రాశిలో శుక్ర సంచారం వలన ఈ రాశి వారు జాగ్రత్తగా ఉండాలని సండితులు సూచిస్తున్నారు. ముఖ్యంగా కోపాన్ని అదుపులో ఉంచుకోవాలి. ఆర్థిక విషయాల్లో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలి. నిర్లక్ష్యంగా ఖర్చు చేయడం మీ భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. వ్యాపారస్తులకు మంచి జరిగే అవకాశం ఉంది. ఉద్యోగస్తుల్లో ఆత్మ విశ్వాశం పెరుగుతుంది.
వృషభ రాశి : కర్కాటక రాశిలో శుక్రుడు సంచరిన్నంత కాలం ఉత్సాహంగా గడుపుతారు. గతంలో పెట్టిన పెట్టుబడులకు ఇప్పుడు ప్రతిఫలం పొందుతారు. కొత్త ఆదాయ మార్గాలు ఏర్పడుతాయి. ఉద్యోగస్తులకు ప్రమోషన్ తో పాటు వేతనం పెరిగే అవకాశం ఉంది. ఈ సమయంలో మీరు తీసుకునే నిర్ణయం లైఫ్? టర్నింగ్? పాయింట్? అవుతుంది. ఎలాంటి ఇబ్బందులు ఉండవు .. ప్రతి పనిలో కూడా విజయం సాధిస్తారు.
మిథున రాశి : శుక్రుడు .. కర్కాటక రాశిలో సంచరించడం వలన ఈ రాశి వారికి కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఖర్చులు అధికమవుతాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించండి. నిరుద్యోగులకు జాబ్? లభించే అవకాశం ఉంది. వివాదాలకు .. గొడవలకు దూరంగా ఉండండి. ఇతరులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. ఉద్యోగస్తులు బిజీగా గడుపుతారు. ఆర్థిక విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని పండితులు సూచిస్తున్నారు.
కర్కాటక రాశి: శుక్రుడు.. కర్కాటక రాశిలో సంచరించడం వలన ఈ రాశి వారికి పనిభారం పెరుగుతుంది. ఉద్యోగస్తులు ప్రశంశలు అందుకుంటారు. సమాజంలో గౌరవం .. కీర్తి.. ప్రతిష్టలు పెరుగుతాయి. కార్యాలయంలో సహోద్యోగుల మద్దతు లభిస్తుంది. ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవు. వ్యాపారస్తులు ఆనందంగా గడుపుతారు. మనసులోని కోరికలు చాలావరకు నెరవేరుతాయి. సంతాన యోగం కలుగుతుంది. ఉద్యోగులకు డిమాండ్ పెరుగుతుంది. ఉద్యోగ, పెళ్లి ప్రయత్నాలు సక్సెస్ అవుతాయి.
సింహ రాశి : కర్కాటక రాశిలో శుక్ర సంచారం వలన ఈ రాశి వారికి శత్రువులు పెరిగే అవకాశం ఉంది.
మనస్సు కలత చెందుతుంది.అనవసరంగా ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితులు ఉంటాయి. కోర్టు కేసుల్లో అనుకూలంగా తీర్పులు వస్తాయి. ఆరోగ్య పరంగా ఇబ్బందులు ఉండే అవకాశం ఉంది. ఆస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. ఉద్యోగస్తులు ఆచితూచి నిర్ణయం తీసుకోవాలి. డబ్బు ఖర్చు విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని పండితులు చెబుతున్నారు.
కన్య రాశి : ఈ రాశి వారికి సెప్టెంబర్ 14 వరకు చేపట్టిన ప్రతి పనిలో విజయం సాధిస్తారు. కొత్త ప్రాజెక్ట్? ను చేపట్టే అవకాశం ఉంది. వ్యాపారస్తులకు అనుకోని లాభాలు కలుగుతాయి. ఉద్యోగస్తులకు ఆదాయం పెరిగే అవకాశం ఉంది. కొత్త పరిచయాలు ఏర్పడుతాయి. పూర్వీకుల ఆస్తి కలసి వచ్చే అవకాశం ఉంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కొత్తగా ప్రేమ చిగురించే అవకాశం ఉంది. ఎలాంటి ఆందోళన చెందకండి.. జీవితం సాఫీగా సాగిపోతుంది.
తులా రాశి : శుక్రుడు .. కర్కాటక రాశిలో సంచరించడం వలన ఈ రాశికి చెందిన ఉద్యోగస్తులకు బాగా అనుకూలంగా ఉంటుంది. వేతనం పెరగడం.. ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న ప్రమోషన్? రావడం.. కావలసిన ప్రదేశానికి ట్రాన్స్ఫర్? అయ్యే అవకాశం ఉంది. నిరుద్యోగులకు విదేశాల్లో జాబ్? లభించే అవకాశం ఉంది. సమాజంలో గౌరవం.. కీర్తి.. ప్రతిష్టలు వృద్ధి చెందుతాయి. వ్యాపారస్తులు అధికంగా లాభాలు పొందుతారు. కొత్త పెట్టుబడులు పెట్టేందుకు.. బిజినెస్? ను విస్తరించే అనుకూల సమయమని పండితులు చెబుతున్నారు.
వృశ్చిక రాశి : శుక్రుడు .. కర్కాటక రాశిలో సంచరించడం వలన ఈ రాశి వారు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. శత్రువుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అనవసన ఖర్చులు మానసికంగా ఇబ్బంది కలిగించే అవకాశం ఉంది. ఎవరినీ ఎక్కువగా నమ్మకూడదు. ఉద్యోగస్తులు అనవసరంగా మాటపడాల్సి వస్తుంది. వ్యాపారస్తులు కొత్తగా పెట్టుబడులు పెట్టకపోవడమే మంచిది. ప్రశాంతంగా ఉండి .. ఆధ్యాత్మిక చింతనతో గడపండి అంతా మంచే జరుగుతుంది.
ధనుస్సు రాశి : శుక్రుడు .. కర్కాటక రాశిలో సంచరిన్నంత కాలం ఈ రాశి వారుఈరోజు అన్ని పనుల్లో విజయం సాధిస్తారు. మీ కలలను నెరవేర్చుకునే అవకాశం లభిస్తుంది. కెరీర్ పరంగా పురోగతి లభిస్తుంది. చేతికి వచ్చిన అవకాశాలను సరైన సమయంలో ఉపయోగించుకోవాలి. మీ కృషికి సరైన ఫలితాలను పొందుతారు. వ్యాపార స్తులకు చాలా శుభప్రదంగా ఉంటుంది. కొత్త ఆదాయ మార్గాలు ఏర్పడుతాయి. అనుకున్న పనిని సాధిస్తారు.
మకర రాశి : శుక్రుడు కర్కాటకరాశిలో సంచారం.. ఈ రాశి వారి అన్ని విధాలా అనుకూలంగా ఉంటుంది. పెళ్లి సంబంధం విషయంలో చర్చలు ఫలిస్తాయి. వ్యాపారస్తులకు చాలా సంతోషంగా ఉంటుంది. ఉద్యోగస్తులు కొత్త ప్రాజెక్ట్తో చాలా బిజీగా ఉంటారు. పనిలో విజయం సాధిస్తారు. సమాజంలో మీ గౌరవం పెరుగుతుంది. ప్రేమ ..
పెళ్లి వ్యవహారాలు కలసి వస్తాయి.
కుంభ రాశి : సెప్టెంబర్? 14 వరకు ఈ రాశి వారికి కొంత కష్టంగా ఉంటుంది. ప్రతి విషయాన్ని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఉద్యోగులు తమ పనిలో బిజీగా ఉంటారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూసే వారు గుడ్? న్యూస్? వింటారు. పెరుగుతున్న ఖర్చులను నియంత్రించుకోవాలి.ఎవరిని గుడ్డిగా నమ్మవద్దని పండితులు సూచిస్తున్నారు. తల్లి దండ్రుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోండి. ప్రేమ.. పెళ్లి వ్యవహారాలను వాయిదా వేయండి.
మీన రాశి : సెప్టెంబర్? 14 వరకు ఈ రాశి వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. వ్యాపారస్తులకు ఊహించని లాభాలు కలుగుతాయి. ఉద్యోగంలో పదోన్నతికి అవకాశాలు ఉంటాయి. ఆదాయం పెరిగినా ఖర్చులు పెరుగుతాయి. కుటుంబ సభ్యులకు మద్దతు లభిస్తుంది. కుటుంబ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి. మీ తండ్రి నుండి మద్దతు లభిస్తుంది. మేధోపరమైన పనుల్లో గౌరవం లభిస్తుంది

# సూర్యా.. సక్సెస్ లేని టైమ్ లో రిస్కీ క్లాష్?



కోలీవుడ్ స్టార్ హీరో సూర్యా తన తదుపరి థియేట్రికల్ రిలీజ్ కోసం సిద్ధమవుతున్నాడు. ఆ సినిమా పేరు 'కరుప్పు'. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం సూర్యా కెరీర్‌లో ఒక విభిన్న యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటోంది. మొదట దీపావళి రిలీజ్ అనుకున్నారు కానీ ఇప్పటివరకు రిలీజ్ డేట్‌పై అధికారిక ప్రకటన రాలేదు. తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు పొంగల్ 2026 రిలీజ్ ప్లాన్ కూడా పరిశీలనలో ఉందని చెబుతున్నారు.

సూర్యా అభిమానులు ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. షూటింగ్ పూర్తయినప్పటికీ, నాన్ థియేట్రికల్ డీల్స్ ఇంకా క్లోజ్ కాలేదనే కారణంగా రిలీజ్ డేట్‌ను ప్రకటించలేదు. టీజర్ మాత్రం విడుదలైంది. టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చినా, సినిమా బజ్ మాత్రం అంచనాలకు తగ్గట్టు పెరగలేదు. సూర్యా గతంలో ఎదుర్కొన్న కొన్ని వైఫల్యాల కారణంగా 'కరుప్పు క్రేజ్ తక్కువగా ఉందన్నది ఇండస్ట్రీ టాక్.

**పొంగల్ రిలీజ్ రిస్క్**


కరుప్పు పొంగల్ 2026కి వస్తే, ఇది నిజంగా పెద్ద రిస్క్ అనే చెప్పాలి. ఎందుకంటే అదే సమయంలో విజయ్ నటిస్తున్న 'జన నాయకన్' సినిమా రిలీజ్ అవుతోంది. శివకార్తికేయన్ 'పరాశక్తి' కూడా అదే సీజన్‌కి వస్తోంది. ఈ రెండు సినిమాలకు ఉన్న అంచనాలు, మార్కెట్, స్క్రీన్లు సూర్యా సినిమాను బలహీనంగా మార్చే అవకాశం ఉంది. కాబట్టి సూర్యా సినిమా స్క్రీన్ కౌంట్ తగ్గిపోవడం ఖాయం.

**తెలుగు మార్కెట్ పరిస్థితి**

కరుప్పు తెలుగు వెర్షన్ విషయానికి వస్తే పరిస్థితి మరింత క్లిష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే పొంగల్ 2026లో ఇప్పటికే పెద్ద సినిమాలు రెడీగా ఉన్నాయి. ప్రభాస్ 'రాజాసాబ్', చిరంజీవి అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న సినిమా, నావీన్ పోలిశెట్టి 'అనగనగా ఒక రాజు' అన్నీ రిలీజ్ అవుతున్నాయి. వీటికి తోడు జన నాయకన్, పరాశక్తి డబ్ వెర్షన్లు కూడా వస్తాయి. ఈ పరిస్థితుల్లో కరుప్పు తెలుగు వెర్షన్‌కు పెద్ద స్థాయి స్క్రీన్లు దొరకడం కష్టం.

**దీపావళి సేఫ్ బెట్**

ఇండస్ట్రీ వర్గాల అంచనా ప్రకారం కరుప్పు దీపావళికి రిలీజ్ అయితే మంచి థియేట్రికల్ కౌంట్ దక్కుతుంది. తమిళంలోనూ, తెలుగులోనూ ఇది ఆడియన్స్‌కు ప్రథమ ఎంపికగా మారే అవకాశం ఉంది. ఫెస్టివల్ హాలిడే సీజన్‌లో కరుప్పు లాంటి మాస్ యాక్షన్ డ్రామా పెద్ద పాజిటివ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. మొత్తం మీద, కరుప్పు విడుదలపై క్లారిటీ త్వరలో రానుంది. పొంగల్ 2026 క్లాష్ అంటే సూర్యాకు రిస్క్ తప్పదు. కానీ దీపావళి రిలీజ్ అయితే మాస్ రెస్పాన్స్‌తో పాటు మంచి స్క్రీన్ కౌంట్ కూడా దక్కే అవకాశం ఉంది. ఫైనల్ గా సూర్యా, ఆర్జే బాలాజీ టీమ్ ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.









# ఎంపికలతోనే కియరాకు ఇలాంటి చిక్కులు!

కెరీర్ లో నటించినవన్నీ భారీ క్రేజ్ ఉన్న సినిమాలే. ప్రతిసారీ అగ్రహీరోల సరసన అవకాశాలొచ్చాయి. కానీ ఈ భామకు సరైన బ్లాక్ బస్టర్ పడటం చాలా కష్టమే అవుతోంది. ఇటీవల అరడజను ఫ్లాపుల తర్వాత వార్ 2 రూపంలో అయినా సక్సెస్ చేతికి అందుతుందని భావించింది. కానీ మొదటిరోజు నిరాశపరిచే రివ్యూలతో అది కూడా ఆవిరైపోయింది. వార్ 2 మొదటి వీకెండ్ నాటికి కేవలం 200 కోట్లు వసూలు చేసింది. సోమవారం నుంచి టికెట్ విండో వద్ద ఊపు తగ్గిపోయిందని ట్రేడ్ విశ్లేషిస్తోంది.

**చాన్నాళ్లుగా దక్కనిది...**

నిజానికి భూల్ భులయా 3 తర్వాత కియరాకు అసలు విజయ అన్నదే లేదు. రామ్ చరణ్ సరసన శంకర్ దర్శకత్వంలో నటించిన %-%గేమ్ ఛేంజర్%-% భారీ హైప్ నడుమ విడుదలై ఘోరమైన డిజాస్టర్ గా మారింది. ఇది నిజానికి చరణ్, శంకర్ లతో పాటు కియరాను కూడా తీవ్రంగా నిరాశపరిచింది. అప్పటికి %-%దేవర%-%లో అవకాశం వచ్చినా కానీ గేమ్ ఛేంజర్ కోసం ఆ అవకాశాన్ని వదులుకుందన్న టాక్ కూడా ఉంది. జగ్ జగ్ జియో, గోవిందా నామ్ తేరా, సత్య ప్రేమ్ కి కథ వంటి సినిమాలు కూడా ఆశించినంత బ్లాక్ బస్టర్లు కాలేదు. దీంతో చాలా కాలంగా కియరా నిరాశలోనే ఉంది.

**ఈ రెండిటితో రియలైజేషన్:**

ఇప్పుడు చాలా హోప్స్ పెట్టుకుని ఎదురు చూసిన %-%వార్ 2%-% చిత్రంపై సమీక్షకులు విరుచుకుపడటంతో తన ఎంపికల విషయంలో ఆలోచించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. హృతిక్, ఎన్టీఆర్ లాంటి అగ్ర హీరోల సరసన అవకాశం వచ్చినా, తన పాత్రలో అంతో ఇంతో విషయం ఉన్నా కానీ, స్క్రిప్టులో మ్యాటర్ లేకపోతే ఓవరాల్ గా ఫలితం ఎలా ఉంటుందో కియరాకు %-%గేమ్ ఛేంజర్%-% తర్వాత వెంటనే %-%వార్ 2%-%తో తెలిసొచ్చింది. కాబట్టి భవిష్యత్ లో స్క్రిప్టులో ప్రత్యేకతను కూడా గెస్ చేయడం నేర్చుకోవాల్సి ఉంది. ఇప్పటి ఈ రియలైజేషన్ నెక్ట్స్ ఎంపికపై ప్రభావం చూపుతుందేమో చూడాలి. పెద్ద స్టార్లు, పెద్ద స్టార్ డైరెక్టర్, బడా నిర్మాతలు మాత్రమే తనకు గొప్ప విజయాన్ని ఇవ్వలేరు. ఇప్పుడు కియరా కూడా ఒక నిత్యా మీనన్ లా, సాయిపల్లవిలా కిందికి దిగి వచ్చి ఆలోచించగలగాలి.

**ఆదుకునేది ఇదొక్కటే...**

ఈ క్లిష్ట సమయంలో కియరాను ఆదుకునేది %-%టాక్సిక్%-% ఒక్కటే. కేజీఎఫ్ యష్ లాంటి ట్యాలెంటెడ్ హీరో సరసన కియరాకు అరుదైన అవకాశమిది.. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం రకరకాల కారణాలతో విడుదల అంతకంతకు ఆలస్యమవుతోంది. గేమ్ ఛేంజర్, వార్ 2 రేంజులో పాన్ ఇండియాలో విడుదలయ్యే మరో చిత్రం కావడంతో కియరా హోప్స్ అన్నీ ఈ సినిమాపైనే.